

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 28 | ఏప్రిల్ | 2025 | పేజీలు : 18






## కాంగ్రెస్ నయవంచక

# ప్రభుత్వం

- తెలంగాణకు మొదటి విలన్ కాంగ్రెస్
- తెలంగాణ ఆర్థిక పరిస్థితిని దెబ్బ తీశారు
- తెలంగాణను నెంబర్ వన్ స్థానంలో నిలబెడితే ఇప్పుడు 14 స్థానానికి తీసుకెళ్లి పోయారు
- లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో ఉన్న దేవుళ్ల అందరి పైనా ఒట్టు వేశారు
- 20 నుండి 30 శాతం కమీషన్లు తీసుకోవడమే కాంగ్రెస్ పని
- హైడ్రా పేరు చెప్పి పేదల ఇళ్లు కూలగొడుతున్నారు
- ఆపరేషన్ కగార్ ఆపి చర్చలు జరపండి
- మహిళలే ఆర్టీసిలో ఉచిత ప్రయాణం వద్దని అంటున్నారు
- 11 ఏళ్ల బిజేపి పాలనలో తెలంగాణకు 11 రూపాయలైనా ఇచ్చారా
- ఒక్క ప్రాజెక్టుకైనా జాతీయ హోదా ఇచ్చారా
- నాకళ్ల ముందే తెలంగాణ ఇలా కావడం నాకు దు:ఖం కలిగిస్తోంది
- పోలీసులు ఇవాళ డైరిలో రాసుకోవాలి
- మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే: కేసీఆర్

సూర్య బ్యూరో ఉమ్మ డి వరంగల్, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్: కాంగ్రెస్ నయ వంచక ప్రభుత్వమని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ఆదివారం ఎల్కతుర్తిలో నిర్వహించిన బీఆ ర్ఎస్ రజతోత్సవ సభ కు ముఖ్య అతిథిగా కేసీఆర్ హాజరైన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి మృతుల కు నివాళులు అర్పించారు. అనంతరం కేసీఆర్ మాట్లాడుతూ కన్నతల్లి , జన్మభూమిని మించినది మరొకటి ఉండదని స్వరాష్ట్రం సాధించాలని నేను ఒక్కడిగా బయలు దేరి తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. 25 ఏళ్ల క్రితం ఎగిరింది గులాబి జెండా ఎంతో మంది అవమానించినా ఎందరో ఆటంకాలు సృష్టించినా ముందుకు వెళ్లామన్నారు. మన ఆకాంక్షయైన తెలంగాణ ను సాధించుకున్నామని పేర్కొన్నారు. ఆనాడు అయినా ఈనాడు అయినా

మిగతా 2లో..



### నిరుద్యోగులకు అండగా నిలిచేందుకే

# జాబ్ మేళా





- యువతకు ఉద్యోగాల కల్పనే ప్రజా ప్రభుత్వ ధ్యేయం
- ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి
- మార్పులకు అనుగుణంగా యువతలో సాంకేతిక నైపుణ్యం పెంపొందించాల్సిన అవసరం ఉంది
- భవిష్యత్తులో ప్రతి ఆరు నెలలకొకసారి జాబ్ మేళాల ఏర్పాట్లు
- భూపాలపల్లిలో నిర్వహించిన జాబ్ మేళాలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

5 లో

## కారు దిగి... ట్రాఫిక్ క్లియర్ చేసిన మాజీ మంత్రి హరీష్ రావు

హనుమకొండ, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఆ పార్టీ శ్రేణులు తరలి వస్తున్న క్రమంలో ఎల్కతుర్తి వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో మాజీ మంత్రి బీఆర్ఎస్ నేత హరీష్ రావు కారు దిగి ట్రాఫిక్ క్లియర్ చేస్తు వాహన డ్రైవర్లకు సూచనలు చేస్తూ కనిపించారు.



# కాంగ్రెస్ నయవంచక ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి..

ఏనాడు అయినా తెలంగాణకు విలన్ నెంబర్ వన్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బలవంతంగా తెలంగాణ ను ఏపిలో విలీనం చేసింది నెహ్రూనే , 14 ఏళ్ల కాంగ్రెస్ ప్రత్యేక రాష్ట్రం ఇస్తామని చెప్పి మనల్ని ఏడిపించిందన్నారు. కాంగ్రెస్ రాజకీయాల అవసరం కోసం మన పోరాటానికి భయపడి తెలంగాణ ఇచ్చిందన్నారు. ప్రజలు మనకు అధికారం ఇస్తే పదేళ్లలో అద్భుతమైనన పనులు చేసి చూపించామని తెలిపారు. ఎన్నో రంగాల్లో తెలంగాణ ను నెంబర్ వన్ చేశామని చెప్పారు. బీఆర్ఎస్ హయంలో చెరువుల నిండా నీళ్లు , రికార్డు స్థాయిలో పంటలు పండించామని తెలిపారు. తెలంగాణ లో పెండింగ్ ప్రాజెక్ట్ లను పూర్తి చేసుకున్నామన్నారు. కాళేశ్వరం కట్టుకున్నామని అద్భుతమైన తెలంగాణ ను తయారు చేసుకున్నామని పేర్కొన్నారు . ఐటీ రంగంలోకి కొత్తగా 7 లక్షల మంది కి ఉద్యోగాలు వచ్చాయని చెప్పారు. గోల్ మాల్ చేయడంలో కాంగ్రెస్ మించిన వాళ్లు లేరని , ఏడాదిన్నరగా కాంగ్రెస్ ఎన్ని హామిలు ఇచ్చింది , ఏమి చేసింది, ఇక్కడ ఉన్న వాళ్లు చాలరని ఢిల్లీ నుంచి గాంధీలు వచ్చి డ్యాన్స్ లు చేసి హామిలు ఇచ్చారని చెప్పారరు. లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణ లో ఉన్నదేవుళ్ల అందరి పైనా ఓట్టు వేశారు. మహిళలే ఆర్టిసిలో ఉచిత ప్రయాణం వద్దని అంటున్నారనని మాట్లాడితే కేసీఆర్ పై నిందల వేస్తున్నారని తెలిపారు. ఆశపడి కాంగ్రెస్ ను నమ్మిన ప్రజలు మోస పోయారని అన్నారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితిని దెబ్బ తీశారు. పరిపాలన చేయడం రాక రాష్ట్రాన్ని ఆగమాగం చేశారని పేర్కొన్నారు. నా కళ్ల ముందే తెలంగాణ ఇలా కావడం నాకు దు:ఖం కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా పేరు చెప్పి పేదల ఇళ్లు కూలగొడుతున్నారని చెప్పారు. తెలంగాణ ను నెంబర్ వన్ స్థానంలో నిలబెడితే ఇ ప్పుడు 14 వ స్థానానికి తీసుకెళ్లి పోయారని తెలిపారు. నా కళ్ల ముందు తెలంగాణ పరిస్థితి ఇలా అవుతుంటే బాధ కలుగుతుందని మరో రెండున్నరేళ్లలో ఇక ఏమి చేస్తారో అని అన్నారు. భూములు అమ్మ వచ్చు అయితే ఏ భూములను అమ్మాలనే విచక్షణ ఉండాలి కదా యూనివర్శిటి భూములను ఎవరైనా అమ్ముతారా అని ప్రశ్నించారు. కేసీఆర్ అనావాళ్లు లేకుండా చేయాలని చూస్తున్నారని ఇది సాధ్యమా అన్నారు. సభ కు ప్రజలు రాకుండా అనేక అటంకాలు సృష్టస్తున్నారని బీఆర్ఎస్ సభలు ఆపుతారా ఈ ప్రభంజనాన్ని ఎలా ఆపుతారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా యాక్టివిస్టులను ఎందుకు అరెస్ట్ చేస్తున్నారని పోలీసులు ఇవాల డైరిలో రాసుకోవాలని మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. ఇది ఆపడం ఎవరి తనం కాదు ఇక నుంచి నేను బయలుదేరతా ఎవరి లెక్కలు ఎంటో తీద్దామన్నారు. కేసీఆర్ నువ్వు అసెంబ్లీకి రా అంటున్నారు పిల్లలు అడిగితేనే సమాధానం చెప్పలేకపోతు న్నారని తెలిపారు. 11 ఏళ్ల బిజేపి పాలనలో తెలంగాణ కు 11 రూపాయలైనా ఇచ్చారా , ఒక్క ప్రాజెక్ట్ కైనా జాతీయ హోదా ఇచ్చారా ప్రశ్నించారు. కగార్ అనే ఆపరేషన్ తో ఛత్తీస్ ఘడ్ లో యువకులను ఊచకోత కోస్తున్నారని ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపేయండి మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నేతల పాల్గొన్నారు.














## ఆర్యవైశ్యుల కొవ్వొత్తుల ర్యాలీ



జఫర్ గడ్, ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ సూర్య:పహల్గాం ఉగ్రమూకల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మశాంతి కోసంఆర్యవైశ్యులు జఫర్ గడ్ లో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు.శనివారం రాత్రి ఆర్యవైశ్య సంఘం నుండి ప్రారంభమైన కొవ్వొత్తుల ర్యాలీని గాంధీ సెంటర్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగించారు.ఈ సందర్భంగా మరణించిన వారి ఆత్మశాంతి కోసం గాంధీ విగ్రహం వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం వైశ్య సంఘం మండలశాఖ అధ్యక్షులు అంచూరి యుగందర్ మాట్లాడుచూ 26మంది టూరిస్టులను ఉగ్రమూకలు కాల్చి చంపిన ఘటన ప్రతి భారతీయున్ని కలిచివేసిందని,ఉగ్రవాదులు ఎక్కడ దాగి ఉన్ననూ, వారిని పట్టుకొని బహిరంగంగా ఉరితీయాలన్నారు.ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం ప్రతినిధులు దాంశెట్టి సోమన్న,ఇమ్మడి అశోక్ , గందె సోమన్న, బోనగిరి శ్రవణ్ కుమార్ ,దొడ్డ రాజ్ కుమార్ ,బజ్జూరి సుధీర్ , బెలిదె హరిశంకర్ , పాలకుర్తి రాజన్న,చందా సంతోష్ ,పట్టూరి శ్రీధర్ ,బజ్జూరి రాజు,బజ్జూరి రమేష్ ,అంచూరి ప్రశాంత్ ,పట్టూరి శ్రీనివాస్,బజ్జూరి సంతోష్ , అంచూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంవత్సరీకానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు



గణపురం రూరల్ ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రానికి చెందిన మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ సతీమణి లీల గత సంవత్సరం మృతిచెందగా ఆదివారం నిర్వహిస్తున్న సంవత్సరీక కార్యక్రమానికి గణపురం మండల కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా లీల చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, గణపురం సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా, దోమల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో బీఆర్ఎస్ దే అధికారం

### మాజీ జడ్పీటీసీ - పోలీస్ ధర్మారావ్

### కొనయమాకులలో ఘనంగా బీ.ఆర్.ఎస్ పార్టీ రజతోత్సవం

గీసుగొండ ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ (సూర్య): రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతుందని మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు అన్నారు.ఆదివారం మండలంలోని కొనయమాకుల గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ రజతోత్సవం సందర్భంగా గ్రామ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగురవేసి,కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మరావ్ హాజరై నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్టీ అధినేత కేసిఆర్ నాయకత్వంలో బి ఆర్ ఎస్ పార్టీ పోరాటం చేసిందని,తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత తెలంగాణ తోలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో పది సంవత్సరాల కాలంలో ఎంతో అభివృద్ధి జరిగిందని,అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. కేసీఆర్ సారథ్యంలో పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా పార్టీ నాయకులకు,కార్యకర్తలకు భారత రాష్ట్ర సమితి 25 వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు లడే సంతోష్,కార్యదర్శి మహమ్మద్ జహీర్, మండల యూత్ అధ్యక్షులు శిరిసే



శ్రీకాంత్,గ్రామ పార్టీ కార్యకర్తలు డోలే రాజేశ్వర్ రావ్,డోలే రమేష్, న్యాలకొండ నర్సింగరావ్,గుండెకారి నర్సింగరావ్, మార్గం రాజు,పీసాల శ్రీను,ఎండి మూర్తిజా,ఎండీ షబ్బీర్,కందారి శంకర్ రావ్, శిరిసే రమేష్,వజ్ర రవి,యూత్ నాయకులు పోలీస్ రాజీవ్ గాంధి, గుండెకారి శ్రీకాంత్,ఎండి అజార్, మహేష్, సృజన్, నాగులు,సిరిసే అఖిల్, నాగరాజు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### తెలంగాణ ఉద్యమ కారులు



మల్హర్, ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ సూర్య :తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన పోరాటంలో నాటి తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమంలో అనేక ఇబ్బందులు, ఒడిదుడుకులు ఎదుర్కొని అనేక ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించి కేసులు, బైండోవర్స్ కాకుండా అక్రమ కేసులను ఎదుర్కోని నేడు దుర్భర జీవితాన్ని గడుపుతున్న ఉద్యమ కారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్ అధికార ప్రతినిధి బోయిని రాజయ్య యాదవ్, సీనియర్ ఉద్యమ కారులు ఐతు బాపు లు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రమైన తాడిచర్ల లో టియూఎఫ్ ఫోరం మండల అధ్యక్షులు బూడిద సతీష్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను ఉద్యమ అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేస్తామని ప్రతి ఉద్యమ కారునికి 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఇల్లు లేని వారికి ఇల్లు కూడా కట్టించి, పెన్షన్స్ సౌకర్యం కూడా కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు తెలిపారు.అలాగే ఉద్యమకారుల మీద నమోదైన కేసుల విషయమై ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాటను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన హామీల అమలుకై భవిష్యత్తులో పోరాటానికి సిద్ధం కావాలన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండలంలోని ఉద్యమకారుల వివరాలను సేకరిస్తున్నామని ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలు తమ పూర్తి బయోడేటాను సమర్పించాలని వారు కోరారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఎఫ్ఐఆర్ నమోదయి కేసులు భరించిన ఉద్యమకారులు, జైలు శిక్ష అనుభవించిన ఉద్యమకారులకు, ఉద్యమంలో అమరులైన అమరుల కుటుంబాలకు న్యాయం చేయడంలో గత బిఆర్ఎస్ పార్టీ వైఫల్యం చెందిందని విమర్శించారు. ఇప్పటికైనా కెసిఆర్ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు పై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు బడితెల వెంకటస్వామి, బండారి శంకరయ్య, కోట చంద్రమౌళి గౌడ్, అవిర్నేని పురుషోత్తం రావు, షేక్ చాంద్ పాషా, ముద్రవేణి కిష్టయ్య, ఆకుల సదానందం, గట్టయ్య, మహిళా అధ్యక్షురాలు బండారి యశోద, గుంటుకు వసంత తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం రైతులకు శ్రీరామ రక్ష

### భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దండు రమేష్

మల్హర్, ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తయారు చేసిన భూభారతి పోర్టల్ తెలంగాణ రైతులకు శ్రీరామ రక్ష అని భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ అధ్యక్షులు దండు రమేష్ అన్నారు.శనివారం మండలంలోని కొయ్యూరు రైతు వేదికలో భూభారతి పోర్టల్ ఆర్ఓఆర్ 2025 చట్టంపై జిల్లా కలెక్టర్. అదనపు కలెక్టర్ ల సమక్షంలో జరిగిన అవగాహన సదస్సులో దండు రమేష్ మాట్లాడారు. తెలంగాణలో రాష్ట్రంలో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం 2020 లో తెచ్చిన ధరణి పోర్టల్ వలన రాష్ట్రంలో 1 కోటి 30 లక్షల మంది రైతులు ఉంటే ధరణి వలన అనేక మంది రైతుల భూమి పట్టా పాస్ పుస్తకాల్లలో భూములు వాళ్లకు తెలియ కుండానే ఇతరుల పేరు మీదికి మారడం,రైతుల పేర్లు తప్పు పడడం,ఇంటి పేరు తప్పుపడడం,సర్వే మెంబెర్ తదతరవి తప్పుగా పడడంతో రైతులు ఎంఆర్ఓ, ఆర్డీఓ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగు తూ ఇబ్బందులు పడుతున్నారని ధరణి అనే పోర్టల్ లోపభూయిష్టంగా ఉందని, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో కమిటీ ఛైర్మన్,ప్రస్తుత రాష్ట్ర ఐటీ,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఎన్నికల మ్యానిఫెస్టోలో మాట ఇచ్చినట్టుగానే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగానే ముందుగా రైతుల భూముల రికారడ్స్ కొరకు ధరణి పోర్టల్



స్థానంలో భూభారతి పోర్టల్ తేవడానికి అనేక మంది సీనియర్ ఐఏఎస్ లతో ఒక కమిటీ వేసి వివిధ రాష్ట్రాల్లో వాళ్ళ భూ రికారడ్స్ ఎలా ఉన్నాయి మన రికారడ్స్ ఎలా ఉండాలి అని 14 నెలలు పరిశోధన చేసి రైతుకు అర్థం అయ్యే సరళమైన పదాలను పొందు పరుస్తూ అనేక మార్పులు చేస్తూ రైతుకు తన




భూమి మీద పక్కా భరోసా కల్పించే విధంగా ఈ భూభారతి పోర్టల్ ను రూపొందించి ఏప్రిల్ 14 డా. బీఆర్ అంబెడ్కర్ గారి జయంతి రోజు భూభారతి పోర్టల్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించారని ఈ చట్టంలో మనిషికి ఆధార్ కార్డ్ ఉన్నట్టే రైతు భూమికి భూదార్ కార్డ్ ఇవ్వబోతున్నారు,అలాగే వ్యవసాయ భూమికి మ్యాప్ (పఠం) లైసెన్స్ సేర్వేయర్ ద్వారా గీయించి రిజిస్ట్రేషన్ దస్తావేజులతో పాటు ఇవ్వనున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో భూభారతి పోర్టల్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తయారు చేయడం జరిగింది, ఈ భూభారతి పోర్టల్ తెలంగాణ రైతులకు శ్రీరామ రక్షా అని వారు కొనియాడారు.

## కోటగుళ్ళు దేవాలయానికి
# వెండి నందుల బహూకరణ



గణపురం రూరల్ ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల దేవాలయానికి పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని 8 ఇంక్లైన్ కాలనీకి చెందిన ఓసి త్రీ లో సింగరేణి ఉద్యోగి గా పనిచేస్తున్న పున్నబోయిన కుమారస్వామి, లావణ్య, వేల్పుల గట్టయ్య లక్ష్మి, ఆదిత్య, ప్రణవి, దంపతులు ఆదివారం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని వెండి నందులను బహూకరించారు. మొదట ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. రుద్రాభిషేకం అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు ఆలయానికి వెండి నందులను బహూకరించిన దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## వైఫై సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి. అజీజ్ ఖాన్**

**పరకాల గ్రంథాలయంలో**

**వైఫై సేవలను ప్రారంభించిన అజీజ్ ఖాన్**



పరకాల, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్: పరకాల గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వైఫై సేవలను పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అజీజ్ ఖాన్ అన్నా రు. ఆదివారం పరకాల గ్రంథాలయంలో వైఫై సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంథ పాఠకుల పోటీ పరీక్షల అవసర నిమిత్తం వారి కోరిక మేరకు వైఫై ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పోరండ్ల సంతోష్ కుమార్, నల్లెల అనిల్ కుమార్, పసుల రమేష్, మార్క రఘుపతి గౌడ్, ఎండి అలీ, పరమేశ్వర్, దుప్పటి సదయ్య, మొగిళి, ఏకు సుధాకర్, సృజన్ కాంత్ , గోవింద్ సురేష్, లైబ్రరియన్ పి. రాజేంద్ర ప్రసాద్, గ్రంథ పాఠకులు గుర్రం మల్లేషం, యాట రాజేందర్, దాసరి రమేష్. తోట నూతన్, గువ్వ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## టోల్ ఫ్రీ నెంబర్, కంట్రోల్ రూమ్
# సేవలను వినియోగించుకోవాలి

**ధాన్యం కొనుగోలులో**

**సమస్యలకు టోల్ ఫ్రీ నెంబర్ 9347416178**

**జిల్లా మేనేజర్, పౌర సరఫరాల శాఖ అధికారి కార్యాలయంలో**

**కంట్రోల్ రూం ఏర్పాటు: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 27 (మేజర్ న్యూస్): జిల్లాలో ప్రస్తుత వేసవిలో ధాన్యం అమ్మకాలలో రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు నెలకొని ఉంటే, వారు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా జిల్లా మేనేజర్, పౌర సరఫరాల శాఖ అధికారి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, టోల్ ఫ్రీ నెంబర్ 9347416178 కు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో






తెలిపారు. కంట్రోల్ రూమ్ కార్యాలయాల పని దినాలలో ప్రతి రోజు ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, నిర్ణీత వేళల్లో టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ధాన్యం అమ్మకాలలో ఏమైనా సమస్యలు ఉంటే, కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 9347416178 కు ఫోన్ చేసి సమస్యలు తెలుపవచ్చని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి తక్షణమే వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు వీలుగా కంట్రోల్ రూమ్ లో ప్రత్యేకంగా సిబ్బందిని నియమించామని అన్నారు. ధాన్యం అమ్మకాలలో ఇబ్బందులు తలెత్తితే 9347416178 కు వాట్సాప్ ద్వారా కూడా సమాచారం అందించవచ్చని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని రైతుల సౌకర్యార్థం నెలకొల్పిన కంట్రోల్ రూమ్ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభతో
# కాంగ్రెస్ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**- చలో వరంగల్ సభకు భారీగా తరలిన బిఆర్ఎస్ శ్రేణులు**

వర్ధన్నపేట మేజర్ న్యూస్ ఏప్రిల్ 27 :హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ 25వ వసంతాల రజతోత్సవ సభతో కాంగ్రెస్ పార్టీ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని కట్రాల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో ట్రాక్టర్లతో ర్యాలీతో బిఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలి వెళ్లారు. ఈ ట్రాక్టర్ల ర్యాలీకి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జెండా ఊపి ప్రారంభించి ట్రాక్టర్ నడిపి కార్యకర్తలను ఉత్సాహపరిచారు. వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటుచేసిన డీజే పాటలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నృత్యాలు పార్టీ కార్యకర్తలలో జోష్ నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ చలో వరంగల్ సేవకు అన్ని వర్గాల ప్రజల నుండి భారీ స్పందన లభించిందని కార్యకర్తలు శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లడం శుభసూచకమని దీంతో కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికలలో బోంద పెట్టడం ఖాయం అన్నారు. టిఆర్ఎస్ పార్టీ సభకు భారీగా ప్రజలు తరలి వెళ్లడంతో కాంగ్రెస్ పార్టీ నాయకుల గుండెల్లో ఆందోళన ప్రారంభమైందని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా





విఫలమైందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఏ హామీ పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కుంటి సాకులు చెబుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తప్పించుకుంటున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం త్వరలో కూలడం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు. కెసిఆర్ నేతృత్వంలోనే బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రజలు సంతోషంగా జీవించారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఇచ్చిన హామీలే కాకుండా పేద బడుగు బలహీన వర్గాలకు ప్రజలకు ఉపయోగపడే విధంగా అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికే దక్కిందన కొనియాడారు. కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మించి లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటుగా రైతుబంధు, రైతు బీమా, రైతులకు కావాల్సిన ఎరువులను అందుబాటులో ఉంచడం వ్యవసాయానికి 24 గంటల నుంచి ఉచిత విద్యుత్ అందించి రైతులకు వెన్నుముకగా నిలిచారని ఆయన తెలిపారు.మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తుల్ల కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ గుజ్జ సంపత్ రెడ్డి, గుజ గోపాలరావు, సిలువేరు కుమారస్వామి, తుమ్మల యాకయ్య, ఎలేందర్ రెడ్డి, గోధుమల మధు, తోటకూర శ్రీధర్, తోటకూరి రాజమణి, బొచ్చు యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో రైతులకు విస్తృత ప్రయోజనాలు

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

కురవి, ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి' (ఆర్.ఓ.ఆర్) చట్టంతో రైతులకు విస్తృత ప్రయోజనాలు కలుగుతాయని, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పేర్కొన్నారు. ఆదివారం సీరోలు మండలకేంద్రం లోని కాంపెల్లి రైతు వైదికలో ఏర్పాటుచేసిన సదస్సులో తెలంగాణ గీతం ఆలపించి, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రదర్శించి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, భూభారతి నూతన చట్టంలోని అంశాలు చదివి రైతులకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ భూభారతి చట్టంపై, అందులో పొందుపర్చిన అంశాల గురించి కలెక్టర్ రైతులకు అవగాహన కల్పించారు.ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం చారిత్రక మార్పు దిశగా ఈ నూతన ఆర్ఓఆర్ చట్టం ఉపకరిస్తుందని, రైతుల భూములకు భరోసా కల్పిస్తుందని సూచించారు. భూ సమస్యలు కలిగిన రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. ఇతర ఏవైనా అంశాలు, సమస్యలను కూడా పరిశీలించి ఈ చట్టంలో చేర్చడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలోపు వాటిని పరిష్కరిస్తారని అన్నారు. తమకు న్యాయం జరగలేదని భావిస్తే రైతులు ఆర్డీఓకు, అనంతరం కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ లో కూడా అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఈ చట్టం ప్రవేశపెట్టిన ఏడాది కాలం లోపు భూ సంబంధిత సమస్యలపై అర్జీలు పెట్టుకునే అవకాశం కల్పించారని వివరించారు. ఆన్లైన్లో భూ భారతి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే






అవకాశం ఉందన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచెల వ్యవస్థ ఉంటుందని, ఈ చట్టం ద్వారా రైతులకు వారి భూముల వివరాలతో కూడిన భూధార్ కార్డులను కేటాయిస్తారని తెలిపారు. భూ సమస్యలు తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు భూభారతి చట్టం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, మిగతా అన్ని రకాల భూముల రికార్డులు రెవెన్యూ కార్యాలయంలో నమోదు అయి ఉంటాయని అన్నారు. ఇదివరకటి ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిలలో అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ లో ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంలోని కీలక అంశాలైన భూ రికార్డులలో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసు పుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, గ్రామ రెవెన్యూ రికార్డులు, రికార్డుల నకలు పొందడం ఎలా అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు.ఈ సదస్సులో నూతన చట్టంపై సంస్కృతిక సారధి సభ్యులు పాడిన పాటలు రైతులను ఆకట్టుకున్నాయి.ఈ రెవెన్యూ సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, ఏడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహమూర్తి, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస నారాయణమూర్తి,ఎంపిడిఓ ఎండి గౌస్, వ్యవసాయ శాఖ అధికారులు ఛాయ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# 29వ డివిజన్ లో క్షేత్ర స్థాయి లో పర్యటించిన మేయర్

## వాసవి కాలనీ, రామన్న పేట ,గాంధీ బొమ్మ ప్రాంతాల్లో పరిశీలన



వరంగల్ టౌన్, ఏప్రిల్ 27 ,మేజర్ న్యూస్ సూర్య: నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ పరిధి లోని వాసవి కాలనీ, రామన్న పేట, గాంధీ బొమ్మ, గంగపుత్ర వీధి ప్రాంతాల్లో మేయర్ గుండు సుధారాణి ఆదివారం క్షేత్ర స్థాయి లో పర్యటించారు. ఈ సందర్భం గా స్థానికం గా ఉన్న శానిటేషన్, డ్రైన్ ,సి సి రోడ్ ల ఏర్పాటు తదితర సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకొని పరిష్కరించడానికి గాను అధికారులతో చరవాణి లో మాట్లాడారు. సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ స్థానికం గా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరు గా అడిగి తెలుసు కోవడం జరిగిందని సుదీర్ఘం గా అపరిష్కృతం గా ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు ఓరుగంటి పూర్ణ వడ్లకొండ విజయ్, పసునూరి చందర్, పాకాల సాంబయ్య, దేవరకొండ కృష్ణ, అప్పరాజు లక్ష్మీ, కొలిపాక పద్మ , సౌరం పద్మ స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు అండగా నిలిచేందుకే జాబ్ మేళా

**యువతకు ఉద్యోగాల కల్పనే ప్రజా ప్రభుత్వ ధ్యేయం**

**ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి**

**భవిష్యత్తులో ప్రతి ఆరు నెలలకొకసారి జాబ్ మేళాల ఏర్పాట్లు**

**భూపాలపల్లిలో నిర్వహించిన జాబ్ మేళాలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 27 మేజర్ న్యూస్:నిరుద్యోగులకు అండగా నిలిచేందుకే జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగావకాశాలను కల్పించడమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు₹అన్నారు. ఆదివారం భూపాలపల్లి లోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమంలో టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా, టాస్క్ ప్లేస్ మెంట్ డైరెక్టర్ ప్రదీప్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే లతో కలిసి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు₹ పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు సరస్వతీ దేవి చిత్రపటం వద్ద ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ పదో తరగతి, ఇంటర్మీడియట్ ,ఐటీఐ, డిప్లొమా, బీటెక్ చదివిన నిరుద్యోగ యువత దాదాపుగా రాష్ట్రంలో 25 నుంచి 30 లక్షల వరకు ఉంటారని అన్నారు. నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా యువత కెరీర్ కు ఎంతో దోహదపడుతుందని అన్నారు. 80కి పైగా వివిధ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొని నైపుణ్యాలను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత అందిపుచ్చుకోవాలన్నారు. భవిష్యత్ అంతా డిజిటల్ యుగంగా మారబోతోందని తెలిపారు. ఈనేపథ్యంలో వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువతలో సాంకేతిక నైపుణ్యం పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. యువత ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకునేందుకు నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రభుత్వం





హైదరాబాద్‌లో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసిందన్నారు. స్కిల్ యూనివర్సిటీ అనేది దేశంలో మరెక్కడా లేదని అన్నారు. సమీప భవిష్యత్లోనే అన్ని జిల్లాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ని అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు. రాష్ట్ర ప్రగతిలో యువత భాగస్వామ్యం కావాలన్నారు. ఒక్క ప్రభుత్వ ఉద్యోగానికి దాదాపు మూడు వేల మంది వరకు పోటీ పడుతున్నారని, మిగతావారు నిరాశ పడుతున్నారని అన్నారు. రాష్ట్ర యువత భవిష్యత్తు పట్ల పరిశ్రమలను తీసుకువచ్చి తద్వారా లక్షలాదిమందికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలను కల్పించాలనే సంకల్పంతో ఈరోజు మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు, ఈ జాబ్ మేళా నిరంతరంగా కొనసాగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రతి ఆరు నెలలకొకసారి జాబ్ మేళాలు భూపాలపల్లిలో నిర్వహిస్తామని, వేలాది మందికి ఉద్యోగావకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. ఎంపికైన నిరుద్యోగులకు శిక్షణ ఇవ్వడం, శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా కృషి చేస్తామన్నారు. నిరుద్యోగ యువత ఆయా గ్రామాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మెగా జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు ఆఫర్ లెటర్లను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే చేతుల మీదుగా అందజేశారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు

## చింతలపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

సంగెం, ఏప్రిల్ 27 (మేజర్ న్యూ సూర్య): మండలంలోని చింతలపల్లి గ్రామంలో ఝాన్సీ లక్ష్మీబాయి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, సన్న వడ్లకు రూ 500 బోనస్ ఇవ్వడంతో రైతుల కళ్ళలో ఆనందం వ్యక్తం





చేస్తున్నారని అన్నారు.రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని,రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.ఏ గ్రేడ్కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. అలాగే చింతలపల్లి గ్రామానికి చెందిన రైతు ధరావత్ శ్రీనివాస్ కి 284 క్వింటాల సన్న వడ్లకు 1లక్ష 42 వేల రూపాయల బోనస్, బోడ నరసింహ 150 క్వింటాల సన్న వడ్లకు రూ 75వేల బోనస్ లభించడంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజాప్రతినిధులు రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు






## రజతోత్సవ సభకు తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు



నెక్కొండ,ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ (సూర్య): బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎల్కతుర్తి లో జరిగే భారీ బహిరంగ సభకు నెక్కొండ మండలం నుండి ఆదివారం భారీ సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లాయి. ఈ సభకు బయలుదేరిన వాహనాలను జెండా ఊపి మండల పార్టీ అధ్యక్షులు సంగటి సూరయ్య, సొసైటీ చైర్మన్ మారం రాము ,మాజీ ఎంపీపీ రమేష్,,వైస్ ఎంపీపీ సారంగపాణి,మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



శాయంపేట, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ సూర్య : కొప్పుల గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2003 2004లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు 21 సంవత్సరాల తర్వాత తమ అపూర్వ కలయికతో ఒకరికొకరు కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి చదివి చదువు నేర్పిన గురువులను సత్కరించి సన్మానం చేశారు. చదువుకునే రోజుల్లో వారు చేసిన అల్లర్లను గుర్తు చేసుకుంటూ తోటి మిత్రులతో సరదాగా గడిపిన రోజులను మళ్ళీ నెమరు వేసుకున్నారు. అనంతరం వారు ఒకరికొకరు పరిచయం చేసుకుని ఎవరెవరు ఏం చేస్తున్నారు వారి స్థితిగతులను మిత్రులతో పంచుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణ అంతా కలియ తిరుగుతూ గత స్మృతులను తలచుకుని ఆనందంతో పొంగిపోయారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యా యులు వి మొగిలి, వినయ్ కుమార్, ఆనంద్, వాసుదేవ్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# చెల్పూర్ లో ఘనంగా బి.ఆర్.ఎస్ రజితోత్సవ వేడుకలు

## జెండా ఎగురవేసిన గ్రామ శాఖ అధ్యక్షులు అల్లూరి శ్రీనివాస్

గణపురం రూరల్ ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ సూర్య: బిఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల ఆవిర్భావ రజితోత్సవ వేడుకలను పురస్కరించుకొని చెల్పూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అల్లూరి. శ్రీనివాస్ మాజీ ప్రజాప్రతినిధులు, తెలంగాణ ఉద్యమ నాయకులు, కార్యకర్తలు ప్రజల సమక్షంలో పార్టీ జెండాను ఎగరవేశారు₹ ఈ సందర్భంగా చెల్పూర్ మాజీ సర్పంచ్ నడిపెల్లి.మధుసూదన్ రావు, మాజీ ఎంపీటీసీ చెన్నూరి.రమాదేవి మధూకర్ మాట్లాడుతూ గులాబీ జెండాతెలంగాణ ప్రజలకు అండ అని అన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కారు చీకట్లో నరకం అనుభవిస్తున్న ప్రజలు, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పాతాళ లోకానికి పాతి పెట్టడమే బిఆర్ఎస్






పార్టీ లక్ష్యంమని అన్నారుఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ రాందాస్.రాజు మాజీ ప్రజాప్రతినిధులు దాసరి.రవీందర్ ఎండి.రజియా, కళ్లెపు.రవీందర్ దాసరి.సంపత్ పిన్నింటి.శ్రీనివాసరావు తెలంగాణ ఉద్యమ నాయకులు కోల.రవీందర్ గౌడ్ పొన్నం.రమేష్ దొగ్గేల.సుధాకర్ దొగ్గేల.దేవేందర్ పార్టీ నాయకులు₹ బొప్పనపల్లి.రాజయ్య, చెన్నూరి.రమేష్, శ్రీనివాసరావు, ఆటో లంబడి.శీను, అల్లూరి.కుమార్, ముల్కనూరి.యాదగిరి, కేటీఆర్ యువసేన నాయకులు₹ పిన్నింటి.మణిదీప్ రావు యువజన నాయకులు₹ గౌడ శ్రీను, దుప్పటి.ప్రవీణ్, చెన్నూరి.వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

### రజితోత్సవ సభకు బయలుదేరిన నాయకులు

బీఆర్ఎస్ రజతోత్సవ ఛలో వరంగల్ సభకు చెల్పూర్ 3వ వార్డు గ్రామ మహిళలు ప్రజలు కార్యకర్తలు పార్టీ నాయకులు చెల్పూర్ మాజీ ఎంపీటీసీ చెన్నూరి.రమాదేవి మధుకర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు చెన్నూరి.రమేష్, బామర్లపల్లి.కుమార్,ఆర్ల.శంకర్, వులిరావు.సమ్మయ్య, చెన్నూరి.వెంకటరమణ,కూరాకుల.ప్రశాంత్ నర్సయ్య, రాజు, రాజయ్య, రవిచంద్ర, సురేష్, శ్రీకాంత్ భరత్ రాజు తదితరుల ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్లారు .

# నూతన భూభారతి చట్టంపై విస్తృత ప్రచారం

## ఆకట్టుకుంటున్న సాంస్కృతిక సారథి బృందాల పాటలు

## ఆరు గ్యారంటీల పథకాలు అమలుపై ప్రచారం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27,మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులలో సాంస్క ృతిక సారథి బృందాలు కొమిరె వెంకన్న, మెరుగు రవీందర్ గౌడ్, గిద్దె రాంనర్సయ్య, బృందాలు విస్తృతంగా సామాన్య ప్రజలకు రైతులకు అర్థమయ్యే రీతిలో భూభారతి చట్టంపై తమ పాటల ద్వారా విస్తృత ప్రచారం కల్పిస్తున్నారు. రెవెన్యూ సదస్సులు ప్రారంభానికి ముందు రైతులను సమీకరించి రైతు వేదికలలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూభారతి చట్టం, ఆరు గ్యారంటీల పథకాల అమలు రాజీవ్ యువ వికాసం పథకం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గ్యాస్, రైతు భరోసా రుణమాఫీ, సన్న బియ్యం పథకం, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత, మహాలక్ష్మి పథకం, ప్రభుత్వం చేపట్టిన అన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు, ప్రభుత్వం సూచించిన సాహిత్యం పాటలతోపాటు జిల్లా బృందం సభ్యుడు గౌరారపు యుగేందర్, రాసిన వందనమమ్మా తల్లి భూభారతి అనే పాట ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజలకు తమ పాటలు,ఆటలు ప్రదర్శనలు అందరిని ఆకట్టుకుంటు న్నాయి.ప్రభుత్వ సూచనల మేరకు జిల్లా



కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల ప్రకారం జిల్లా పౌర సంబంధాల అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్, దిశ నిర్దేశంలో షెడ్యూలు ప్రకారం ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందనీ, టీం సభ్యులు కొమిరే వెంకన్న, మెరుగు రవీందర్ గౌడ్, గిద్దె రాంనర్సయ్య, కంబాలపల్లి సత్యనారాయణ, బండ వెంకన్న, తదితర సాంస్క ృతిక సభ్యులు తెలిపారు.







# ముగిసిన వేసవి శిబిరం

తరిగొప్పుల ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ (సూర్య): పిల్లల అభివృద్ధి ఆత్మవిశ్వాసం సృజనాత్మకతను ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తుల వీరస్వామి అన్నారు తరిగొప్పుల మండలం లోని అబ్దుల్ నాగారం పాఠశాలలో రెండు రోజుల క్రితం ఆచరణ స్వచ్ఛంద సంస్థ మరియు అగ్రి ఫౌండేషన్, యువసేన సహకారంతో ప్రాథమిక పాఠశా లలో రెండు రోజుల వేసవి శిక్షణ శిబిరం ముగిసిందన్నారు విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు వారి లోన దాగి ఉన్న కలలను బయటకు తీయడం సంతోషంగా ఉందన్నారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో విద్యతో పాటు సమాజంలో ఎదుటి వ్యక్తితో ఎలా పోటీ పడాలి జీవితంలో ఓడిన తిరిగి మళ్లీ ప్రయత్నించి విజయం సాధించాలని అనే విషయాలు చిన్నప్పటినుంచి విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని వారు సూచించారు ఆటపాటల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రంతో పాటు బహుమతులను అందించారు ఈ కార్యక్రమంలో స్వచ్ఛంగా సంస్థల ప్రతినిధులు మరియు ఉపాధ్యాయులు పెద్దన్న విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# రాజ్యాంగాన్ని అవహేళన చేసి మాట్లాడుతే సహించం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితెల రాజయ్య



మల్హార్, ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ సూర్య : రాజ్యాంగాన్ని అవహేళన చేసి మాట్లాడుతే సహించమని మల్హార్రావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడితెల రాజయ్య అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలోని మల్లంపల్లి లో ఏఐసిసి, టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు ఐటీ పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితెల రాజయ్య ఆధ్వర్యంలో జై బాపు జై బీమ్ జై సంవిదాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ అధ్యక్షులు దండు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి, అధికార ప్రతినిధి జంపయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత రాజిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు కొండా రాజమ్మ మాట్లాడారు. బిజెపి అధికారం చేపట్టక అంబేద్కర్, మహత్మ గాంధీ గాంధీని, రాజ్యాంగాన్ని అవహేళన చేసి మాట్లాడుతు పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని విమర్శించారు. రాజ్యాంగాన్ని అవహేళన చేసి మాట్లాడుతే సహించమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా ప్రదాన కార్యదర్శి లాకావత్ సవెందర్, మహిళా ఉపాధ్యక్షురాలు తెప్పల రజిత, నాయకులు వేల్పుల రవి, మాజీ ఉపసర్పంచి మమత, గడ్డం ప్రేమ్ కుమార్, వేల్పుల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



# అంత్యక్రియలలో పాల్గొన్న కొండేటి శ్రీధర్

వర్ధన్నపేట మేజర్ న్యూస్ ఏప్రిల్ 27: వర్ధన్నపేట పట్టణ వాస్తవ్యులు ల్యాదేళ్ల ప్రభాకర్ అనారోగ్యంతో మృతిచెందగా వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ పేదల ప్రభాకర్ పార్థివదేహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి. అంతిమయాత్రలో పాల్గొన్నారు. వీరు వెంట బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం పట్టణ బిజెపి నాయకులు ఉన్నారు .

# శ్రీ మాధవానంద సరస్వతి స్వామి శ్వేతార్క ఆలయ సందర్శన

## వసంతోత్సవాల ఏర్పాట్ల పరిశీలన



వరంగల్ లీగల్: ఏప్రిల్ 27: మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ గణపతిగా భాసిల్లుతు న్న హనుమకొండ పట్టణ కాజీపేట శ్రీ శ్వేతార్క మూల గణపతి స్వామి వారిని ప్రతిష్టించి 27 వసంతాలైన సందర్భంగా ఈనెల 30 నుండి మే 4 వరకు పంచాంగదీక్షతో నిర్వహించే 27వ వసంతోత్సవాల ఏర్పాట్లను పరమహంస పరివ్రాజకాచార్యులు మదనానంద సరస్వతి పీఠాధీశ్వరులు శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతీ స్వామి ఆదివారం పరిశీలించారు. దేవాలయ ప్రధాన అర్చకులు అయినవోలు రాధాకృష్ణ శర్మ, సాయి కృష్ణ శర్మలతో ఉత్సవ ఏర్పాట్లను, పూజ కార్యక్రమాల వివరాలను, స్వామివారి ఊరేగింపు, అనంతరం అన్నదాన కార్యక్రమాల వివరాలను పరిశీలించారు. ఉత్సవాల్లో నిర్వహించే హోమ, అభిషేక కార్యక్రమాలు ఏ విధంగా నిర్వహిస్తే చక్కటి ఫలితాలను పొందగలుగుతామో వాటికి సంబంధించిన విధివిధానాలను సూచించారు. ఈ క్రమంలో మే 1న ఉదయం స్వామి వారు దేవాలయాన్ని తిరిగి సందర్శిస్తారని, ఆరోజు స్వామి వారికి పాద పూజా కార్యక్రమం ఉంటుందని భక్తులు స్వామివారి శిష్యులు అధిక సంఖ్యలో పాల్గొని వసంతోత్సవ కార్యక్రమాలను జయప్రదం చేయడమే కాకుండా ప్రత్యక్షంగా పరోక్షంగా, పూజ కైంకర్యాల్లో పాల్గొనవలసిందిగా ప్రధానార్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర శర్మ, మేనేజర్ రవి, అసిస్టెంట్ మేనేజర్ దుర్గం సుదీర్, పి ఆర్ ఓ మని, గంటా శ్రీనివాసరావు ,పాక పవన్ కుమార్, సాయికుమార్, సాయిరాం, వీరేందర్, తుమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులు దళారులకు వరి ధాన్యం అమ్మి మోసపోవద్దు



సంగెం, ఏప్రిల్ 27 (మేజర్ న్యూస్ సూర్య): రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని,రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజు సంగెం మండల కేంద్రంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ ధాన్యం కొన్న మూడు రోజుల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ అవుతుందని, ధాన్యం నగదు తో పాటే బోనస్ 500 రూ అదనంగా ఇస్తున్నామన్నారు.రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని,రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఏ గ్రేడ్కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ ప్రభుత్వం ఇస్తుందని, దానితో సన్న రకం వరిసాగు భారీగా పెరిగింది అన్నారు.గత ఏడాది రబీ తో పోలిస్తే ప్రస్తుత రబి సీజన్ లో సన్నాల సాగు విస్తీర్ణం 68 శాతం పెరిగిందని తెలిపారు. మొత్తం 50.61 లక్షల టన్నుల

**సన్న వడ్లకు బోనస్ 500రూ ఇవ్వడం వల్ల రైతుల కళ్ళలో ఆనందం**

**ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి రైతులు గిట్టుబాటు ధర పొందాలి**

**రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**సంగెం, మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన**

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



దిగుబడి వచ్చిందన్నారు. మండల కేంద్రంలో వరిసాగు విస్తీర్ణం 6300 ఎకరాలు అని, సన్న రకాల సాగు విస్తీర్ణం 5670 ఎకరాలు అని, దొడ్డు రకాల సాగు విస్తీర్ణం 630 ఎకరాలు అని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికపరంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,రైతులు నూతన వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ అధిక దిగుబడినిచ్చే పంటలను



సాగు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజాప్రతినిధులు వ్యవసాయ అధికారులు రైతులు మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కుంకుమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి



## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ 27 : ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం ప్రముఖ శైవాగమ పండితులు బ్రహ్మశ్రీ కోమలపల్లి సంపత్ కుమార్ శర్మ, ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావులు పరకాల ఎమ్మెల్యే రేవురు ప్రకాష్ రెడ్డినీ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఆలయ ప్రాకార మంటపము, ముఖ మంటపం, ప్రసాద మహారాజ గోపురంలో శిలాశికరములు ప్రభుత్వం తరపున నిర్మించుటకు డిప్యూటీ ఇంజనీర్ తో ఫోన్లో మాట్లాడి వెంటనే పరిశీలించి వారం రోజులలో నమూనాలను, అంచనా వ్యయములు తెలుపలని ఆదేశించారు. ఎమ్మెల్యే దంపతులకు స్వామివారి శేష వస్త్రాలను, ప్రసాదము, ఆశీర్వచరములను పండితులు అందజేశారు.






## పార్టీ జెండాలను ఆవిష్కరించిన చల్లా



పరకాల, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్: పరకాల పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవంగా సందర్భంగా ఆదివారం పలు వార్డులలో పార్టీ జెండాలను మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఎల్కతుర్తిలో జరుగుతున్న రజతోత్సవ మహాసభ కు బయలు దేరిన వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , యూత్ నాయకులు పాల్గొన్నారు.






## బి ఆర్ ఎస్ రజోత్సవ సభకు భారీగా తరలి వెళ్ళిన గులాబీ శ్రేణులు



రాయపర్తి ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా ఎలుకతుర్తి లో చేపడుతున్న 25 సంవత్సరాల బి ఆర్ ఎస్ పార్టీ రజచోత్సవ సభ కు ఆదివారం మండల కేంద్రముతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలోని గులాబీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు గ్రామాలలోని బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పార్టీ జెండాను ఎగురవేసి అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాలలో గులాబీ శ్రేణులు పార్టీ జెండా ఊపి బయలుదేరారు చాలా రోజుల తర్వాత బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకుడు కేసీఆర్ ఈ సభలో పాల్గొనడంతో కార్యకర్తలు అంతా నూతన ఉత్సాహంతో బయలుదేరారు ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలోని రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు ప్రజలు మరల కేసీఆర్ పాలనే రావాలని కోరుకుంటున్నారన్నారు రాబోవు రోజులలో మరలబి బి ఆర్ ఎస్ పార్టీ ఏ గెలుస్తుంది అని కేసీఆర్ పాలనే వస్తుంది అని వారు ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల నాయకులు గ్రామాల అధ్యక్షులు మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకోని వ్యక్తికి తీవ్ర గాయాలు



వర్ధన్నపేట మేజర్ న్యూస్ సూర్య ఏప్రిల్ 27: వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని డిసి తండా వద్ద ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన కథనం ప్రకారం పట్టణ పరిధిలోని నీలగిరి స్వామి తండాకు చెందిన బానోతు రమణ తన ద్విచక్ర వాహనంపై తండాకు వెళ్తుండగా డీసీ తండా వద్ద ట్రాక్టర్ అతివేగంగా వచ్చి సదుపుతప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో రమణకు తీవ్ర గాయాలు అయ్యారు. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎంకు తరలించగా పరిస్థితి విషమంగా ఉందనీ మెరుగైన వైద్యచికిత్స కోసం హైదరాబాద్ తరలించాలని వైద్యులు సూచించడంతో హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. అయినప్పటికీ పరిస్థితి విషమంగానే ఉన్నట్లు సమాచారం.

# కారు దిగి కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

రాయపర్తి, ఏప్రిల్ 27,(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన,నేతాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు గిర్క అశోక్, కామెడీ రమేష్, కొట్టం సంపత్,కొట్టం రామ్ రెడ్డి,గీరుకత్తుల హరీష్, కెమ్మిడి అరవింద్,జంపాల యాకయ్య, గుజ్జ మహేష్,చెవురబోయిన రాజు,ఎర్ర వెంకన్న కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బి ఆర్ ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజక వర్గ ఇన్చార్జి హను మాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమల పట్ల ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పనిచేస్తున్నారని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గంలోని అన్ని స్థానాలనూ కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన స్వల్పకాలంలోనే అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రారంభించిందని,నాయకులు అందరూ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మండల ఉపాధ్యక్షుడు భూక్య సమ్మయ్య,మాచర్ల ప్రభాకర్,పెండ్లి మహేందర్ రెడ్డి,ఎనగంధుల మురళీ,కుంట రమేష్,రామా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత హమీలతో ప్రజలను వంచించిన కాంగ్రెస్

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి

### వరంగల్ రజతోత్సవ సభకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

మల్హర్, ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ సూర్య : మోసపూరిత అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బిఆర్ఎస్ మల్హర్ రావు మండల పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రమైన తాడిచెర్లలో బిఆర్ఎస్ 25 వ రజతోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించి వరంగల్ లోని ఎల్కతూర్తిలో జరుగుతున్న రజతోత్సవ భారీ బహిరంగ సభకు తరలి వెళ్తున్న వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి మాట్లాడుతూ.. ఆచరణకు సాధ్యం కాని అనేక మోసపూరిత వాగ్దానాలతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఈ రోజు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కాక ప్రజలు అల్లాడుతున్నారని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం విహారయాత్రలు తప్ప ప్రజలకు ఒరిగిందేం లేదని ఎద్దేవా చేశారు. గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. కెసిఆర్ తెచ్చిన అనేక పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. కాంగ్రెసు మానిఫేస్టోలో పొందుపరిచిన హామీలైన రుణమాఫీ, రైతు బరోసా, గ్యాస్ సబ్సిడీ ఏ ఒక్కటీ కూడా సంపూర్ణంగా అమలుకు నోచుకోలేదని అలాగే కళ్యాణ లక్ష్మీ మహలక్ష్మీ తదతర పథకాల ఊసే లేదని




విమర్శించారు. రానున్న రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ రజతోత్సవానికి తరలి వెళ్లిన వారిలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కోట రవి గౌడ్, దేవర్నేని రాజేశ్వర్ రావు, మల్క రాజేశ్వర్ రావు, గుమ్మడి రవి, బూడిద మల్లేష్, అర్ని సత్యనారాయణ, అన్నంనేని మధు సూదన్ రావు, రామిడి గట్టయ్య, సిద్దుల ఓదెలు, సుంకరి సత్యనారాయణ, కామ శంకర్, బూడిద సతీష్, నారమళ్ళ నవీన్, మంథిని సమ్మయ్య, చల్లా కుమార్, శ్రీధర్, సిద్ధు, సందీప్ తదితరులు ఉన్నారు.

# అఖిల భారతీయ సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు గా సోదా రామకృష్ణ



పరకాల ,ఏప్రిల్ 27 ,మేజర్ న్యూస్ సూర్య: అఖిల భారతీయ సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ ఆల్ ఇండియా ఉపాధ్యక్షులుగా సోదా రామకృష్ణ ఎన్నికైనారు. మహారాష్ట్రలోని నాగపూర్ లో జరిగిన ఆల్ ఇండియా సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ జాతీయ స్థాయి ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో ఆల్ ఇండియా సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ ఆల్ ఇండియా ఉపాధ్యక్షులుగా సోదా రామకృష్ణ వాల్మీకి ఎన్నికైనారు. ఆల్ ఇండియా ఉపాధ్యక్షులుగా నియమించిన జాతీయ అధ్యక్షులు చరణ్ సింగ్ ఠాగూర్ కి ,సహకరించిన ప్రతి ఒక్కరికి సోదా రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ పర్చా తదితరులు పాల్గొన్నారు.



# పల్లగుట్టలో ప్రారంభమైన బొడ్రాయి ప్రతిష్ట వేడుకలు



స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్), ఏప్రిల్ 27, మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో ఈ నెల 27 నుంచి 30 వరకు నిర్వహించే బొడ్రాయి ప్రతిష్ట వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభం మయ్యాయి.ఈ సందర్భంగా దేశగురువు సీతారాం రెడ్డి గుర్రంపై ముందు సాగుతూ గ్రామస్తులు డప్పుల చప్పుళ్లతో నృత్యాలు చేస్తూ విగ్రహాలను ఊరేగించారు.ఈ కార్యక్రమంలో చిల్పూర్ గుట్ట ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు, తహసిల్దార్ బాశెట్టి హరిప్రసాద్,పీఏసీస్ వైస్ ఛైర్మెన్ చిర్ర నాగరాజు,చిల్పూర్ గుట్ట డైరెక్టర్ రత్నాకర్ రెడ్డి, గ్రామస్తులు చల్లారపు శ్యామ్ కుమార్,ఎనగందుల నర్సింహ రెడ్డి, వేల్పుల గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.









## తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్

స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్),ఏప్రిల్27,మేజర్ న్యూస్(సూర్య): బీఆర్ ఎస్ పార్టీ రజతోత్సవం సందర్భంగా ఎల్కతుర్తిలో నిర్వహించే భారీ బహిరంగసభలో బాగంగా జనగామ జిల్లా చిల్పూర్ మండలం రాజవరం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎండి యాకుబ్ పాషా పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా యాకుబ్ పాషా మాట్లాడుతూ చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని అన్నారు.ఆయన సీఎం గా ఉన్నప్పుడు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలో నెంబర్ వన్ గా నిపిలిపారని తెలిపారు.ఆయన నాయకత్వంలో పార్టీ 24 వసంతాలు పూర్తి చేసుకుని 25 వ వసంతలోకి అడుగుపెట్టడం జరిగిందన్నారు. అనంతరం సభకు వెళ్లే వాహనాలను పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. అలాగే చిల్పూర్ గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మాచర్ల ప్రవీణ్ పార్టీ జెండాను ఆవిష్కరించి మహా సభకు వెళ్లే వాహనాలను పార్టీ జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాజవరం నాయకులుచిల్పూర్ గుట్ట మాజీ డైరెక్టర్ భైరగోని మల్లయ్య, బీఆర్ ఎస్ నాయకులు కన్నెబొయిన కొమురయ్య యాదవ్,ఉడుత అశోక్ యాదవ్, ఎడ్ల శ్రీను,ఎడ్ల మహిపాల్, రంగు రవిగౌడ్, మచ్చ రమేష్,ఎండి అస్సద్ చిల్పూర్ నాయకులు మాజీ సర్పంచ్ రాజ్ కుమార్,మాజీ ఉపసర్పంచ్ గాదె రాజు, నారగోని రవిచంద్ర, రాజనికు మార్, జంపయ్య, రాజయ్య, బాలరాజు,వెంకన్న,నారగొని రాజు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఏకలవ్య ఎరుకల ఐక్యవేదిక సంఘం మండల కమిటీ ఎన్నిక

### అధ్యక్షుడిగా సముద్రపు జగదీష్

### ప్రధాన కార్యదర్శిగా అంగడి వెంకటేష్ ఎన్నిక

మంగపేట, ఏప్రిల్ 27, సూర్య(మేజర్ న్యూస్): ఏకలవ్య ఎరుకల ఐక్యవేదిక సంఘం మంగపేట మండల కమిటీ శనివారం ఎన్నుకున్నట్టు ఆ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పాలకుర్తి సమ్మయ్య తెలిపారు. ఈ ఎన్నికలో అధ్యక్షులుగా సముద్రపు జగదీష్, ప్రధాన కార్యదర్శి అంగడి వెంకటేశ్, కోశాధికారి అంగడి వెంకన్న, కార్యదర్శి మేడ సాయిలు, ప్రచార కార్యదర్శి అంగడి సమ్మయ్య, కార్యవర్గ సభ్యులుగా సురేష్, సారయ్య, నాగరాజు, మేడ సమ్మయ్య, అంగడి శ్రీను, మహిళా మండల అధ్యక్షురాలుగా అంగిడి నాగ లక్ష్మి, మహిళా ప్రధాన కార్యదర్శిగా కోట లలిత లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు తెలిపారు. ఈ సందర్భంగా పాలకుర్తి సమయం మాట్లాడుతూ.. స్వతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు గడుస్తున్న ఎరుకల కులస్తుల స్థితిగతులు ఏమాత్రం మారలేదని, ఏ పాలకుడు కూడా పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు. మైనార్టీలో ఉన్న మనకు, ఇన్ని సంఘాలు ఎందుకు అనే సదుద్దేశంతో అన్ని సంఘాలను ఏకం చేసి దగాపడ్డ ఎరుకల జాతి ప్రగతి పదంపై నడిపించేందుకు అందరం ఏకం కావాలి అని, ఏకలవ్య ఎరుకల ఐక్యవేదికను మొట్ట మొదటిసారిగా ములుగు జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు .ఈ సంఘం అన్ని జిల్లాలలో విస్తరింప చేసి సంఘాలకు అతీతంగా ఉమ్మడిగా కార్యాచరణలు తీసుకొని ముందుకు పోవడం ఈ సంఘం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతరం సముద్రపు జగదీష్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన జిల్లా అధ్యక్షులు పాలకుర్తి సమ్మయ్యకి, జిల్లా మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మేడ సాయిలు, అంగిడి వెంకన్న, అంగిడి సమ్మయ్య, అంగిడి సురేష్, సముద్రపు నాగరాజు , సముద్రపు సారయ్య, మేడ సమ్మయ్య, అంగిడి శీను, మేడ బుర్రయ్య, మేడ వంశీ, మేడ నాగసాగర్ పాల్గొన్నారు.



# నేషన్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ






ఇనుగుర్తి, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని చీన్య తండా ప్రాథమిక పాఠశాలలో ఆదివారం నేషన్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రవీందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.మిషన్ విద్యా విజ్ఞాన్ ద్వారా గ్రామీణ, వెనుకబడిన విద్యార్థులకు చేయూతగా ఉండేందుకు ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని ఈ నెల 27 నుండి మే 31 వరకు నిర్వహించబడుతుందని ప్రోగ్రాం కోఆర్డినేటర్,అసిస్టెంట్ మేనేజర్ జయకృష్ణ మరియు శాస్త్రవేత్త మోహన్ తెలిపారు. మిషన్ విద్యా విజ్ఞాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ, గిరిజన మరియు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఈ శిక్షణ ఉచితంగా అందించబడుతుందని అన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలు మేధో మథనంకు సమానమైనవని ఇటువంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని,విద్యార్థులు ఉత్తమ స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.విద్యార్థులకు మరియు లైబ్రరీ కోసం 500కు పైగా ఇంగ్లీష్ డిక్షనరీలు, గ్రామర్ పుస్తకాలు, స్వామి వివేకానంద గ్రంథాలు, నోటుబుక్స్, కంప్యూటర్లు, వాలీబాల్, క్యారం బోర్డు, చేస్, వంటి ఇతర క్రీడాసామగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు డాక్టర్ అశోక్ పరికిపండ్ల, అదనపు డిఎంహెచ్ఓ డా. శ్రీనివాస్, డా. జె. రాజారాం, డాక్టర్ శంకర్,భాస్కర్, ఇస్రో శాస్త్రవేత్త మహేందర్, హెడ్ మాస్టర్ వెంకటరమణ, ఇంగ్లీష్ టీచర్ రవీందర్, మాజీ సర్పంచ్ అరుణ హరిచంద్, దేశ్య, రావోజీ, రాంజీ, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భోత్సవ వేడుకలు





ఇనుగుర్తి, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ (సూర్య):బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భోత్సవ దినోత్సవం సందర్భంగా ఇనుగుర్తి మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ వద్ద మరియు చిన్న నాగారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇనుగుర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య మరియు చిన్న నాగారం గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దెల సుధాకర్ బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి సీతామహాలక్ష్మి జెండా ఊపి చలో వరంగల్ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులను తరలించారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మాజీ సర్పంచ్ దార్ల రామూర్తి, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్,బొబ్బిలి మహేందర్, గండు నాగన్న, పింగిలి శ్రీనివాస్,తొర్రూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కసరబోయిన విజయ్ యాదవ్, పార్టీ డివిజన్ యూత్ అధ్యక్షులు బండారు శ్రీనివాస్ రెడ్డి, బైరు కొమురయ్య, వడపల్లి కొండయ్య, బొబ్బల ముత్తయ్య, బైరు భద్రయ్య, మునిగంటి కుమార్, భూక్య లచ్చు నాయక్, చెడుపాక యాకుబ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కురవి లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ

### -బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తోట లాలయ్య



కురవి,ఏప్రిల్ 27,మేజర్ న్యూస్ (సూర్య):మండల కేంద్రంలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ ఆదివారం టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కొణతం విజయ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ జెండాను బి.ఆర్.ఎస్ పార్టీ కురవి మండల అధ్యక్షుడు తోట.లాలయ్య ఆవిష్కరించారు...ఈకార్యక్రమంలో బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి.పిచ్చిరెడ్డి బి.ఆర్.ఎస్.యూత్ నాయకులు గుగులోత్ రవినాయక్,మండల ప్రధాన కార్యదర్శి నూతక్కి సాంబశివరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కోణతం విజయ్,సర్పంచ్ నూతక్కి. నరసింహరావు,సీనియర్ నాయకులు ఐలి.నరహరి, బోడ.శ్రీను, బాధావత్.రాజు నాయక్, బాదే.నాగయ్య, గుగులోత్.నెహ్రు,ఎంపీటీసీ చిన్నం. భాస్కర్,,మండల యూత్ అధ్యక్షుడు బానోత్ రమేష్, సీనియర్ నాయకులు ఇరుగు.వెంకన్న,ఆమెడ.మల్లికార్జున్, దుడ్డేల.వినోద్,గ్రామ యూత్ అధ్యక్షుడు శ్రీను, దడిగల.రవి యతిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ రావాలి కావాలి అంటున్న ప్రజలు

### రజితోత్సవ సభకు భారీగా తరలి వెళ్లిన జన జాతర

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు కవిత




నెల్లికుదురు ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ (సూర్య) కెసిఆర్ ప్రభుత్వంలోనే అందరికీ మేలు జరిగిందని, తిరిగి రావాలి, కావాలి అని ప్రజలందరూ కోరుకుంటున్నారని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత అన్నారు. ఆదివారం మండలంలోని మునిగలవీడు స్టేజి వద్ద కెసిఆర్ ఏర్పాటు చేసిన రజితోత్సవ సభకు తరలి వెళ్తున్న బస్సులకు జిల్లా అధ్యక్షురాలు కవిత జెండా ఊపి ప్రారంభించారు. మండల కేంద్రంతో పాటు మదనతుర్తి, వస్త్రుంతండా, మునిగలవీడు, రాజుల కొత్తపల్లి, నైనాల గ్రామాలలో ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు జెండా ఎగురవేసి రజితోత్సవ సభకు తరలి వెళ్లారు. అనంతరం మాలోతు కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి అభివృద్ధి జరుగుతుంది అనే ఆశతో మార్పు కోసం కాంగ్రెస్ ని గెలిపించామని కానీ కెసిఆర్ పాలనే కావాలని కెసిఆర్ అధికారంలోకి రావాలని ప్రజలందరూ తెలిపారు. రజితోత్సవ సభకు ప్రజలు సుమారు నా నుండి పదివేల మంది తరలి వెళ్లారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లని నవీన్ రావ్, చిర్ర శ్రీనివాస్, మాన్సింగ్, కొమ్ము అనిల్, మంద అశోక్, భూక్య

# ఘనంగా శాంతినికేతన్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



### నెల్లికుదురు లో 'ఆత్మీయ స్నేహితుల'కలయిక

నెల్లికుదురు,ఏప్రిల్27,మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని పార్వతమ్మగూడెం స్టేజ్ సమీపంలో శాంతినికేతన్ హైస్కూల్ కు 2003-04 %బాజ% బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆత్మీయ అపూర్వ కలయికగా సాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ గురువులను ఘనంగా సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని పులకించిపోయారు.ఈ సందర్భంగా పూర్వ పాఠశాల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు మంగి వెంకన్న,అన్నారం లు మాట్లాడుతూ... శాంతినికేతన్ విద్యాలయం ఎంతోమందిని ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకెళ్లిందని శాంతినికేతన్ ఒక ప్లాట్ ఫామ్ గా తయారుచేసి ప్రతి టీచర్ స్టూడెంట్ పరస్పర సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు బీరయ్య, కురియావుల కృష్ణయ్య,యాసం రమేష్,మద్దెల శ్రీనివాస్,రాస వెంకట్ రెడ్డి,ఉప్పలయ్య,పద్మ,గౌస్ పాషా,రమేష్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆత్మ చైర్మన్ కు ఘన సన్మానం



కురవి,ఏప్రిల్ 27మేజర్ న్యూస్ (సూర్య):ఆత్మ మరిపెడ డివిజన్ చైర్మన్ గా నల్లు సుధాకర్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ ఆదివారం ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.మండల కేంద్రంలో సింగు రమేష్ దడగల నరసయ్య ఇరుగు సుగుణల ఆధ్వర్యంలో కురవి గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ( ఏ ఐ టి యు సి అనుబంధం) ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ప్రభుత్వ విప్పు రామచంద్రనాయక్ సహకారంతో వారికి అన్ని విధాల ప్రభుత్వపరంగా సహాయం అందేటట్టు చూస్తానని అన్నారు.కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, తురక రమేష్ జీపీ వర్కర్స్ లు పాల్గొన్నారు.

## విప్లవ నాయకురాలు పార్థీవ దేహం మెడికల్ కాలేజీకి అప్పగింత...



మహబూబాబాద్ ఏప్రిల్ 27,మేజర్ న్యూస్ (సూర్య)సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న సతీమణి, విప్లవ నాయకురాలు అరుణశ్రీ మృతదేహాన్ని మహబూబాబాద్ మెడికల్ కళాశాలకు అప్పగించేందుకు అంగీకార పత్రాన్ని తెలంగాణ నేత్ర, అవయవ, శరీర దాతల అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ పరకాల రవీందర్ రెడ్డికి అందజేస్తున్న మండల వెంకన్న, డాక్టర్ మండల ప్రత్యూష, మైస శ్రీనివాసులు తదితరులు.

## మృతుని కుటుంబానికి పరామర్శ..




కేసముద్రం, ఏప్రిల్ 27:మహబూబాబాద్ జిల్లా గోపా జిల్లా గౌరవ అధ్యక్షులు,బిఆర్ఎస్ జిల్లా నాయకులు ముత్యం వెంకన్న గౌడ్ తండ్రి ముత్యం బిక్షం గౌడ్ ఇటీవల మరణించగా కేజీ కేఎస్ జిల్లా అధ్యక్షులుయమగాని వెంకన్న గౌడ్,సమ్మెట వెంకన్న గౌడ్ గౌడ సంఘాల కన్వీనర్,మోడెం వెంకటేశ్వర్లు, కేజీ కేఎస్ మండల కార్యదర్శి, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు రాములు ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి బిక్షం గౌడ్ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి మృతుని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ఆయన కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు.

# రక్షణ సదుపాయాలు లేని చోట ఈతకు వెళ్ళరాదు....

### జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్




మహబూబాబాద్ ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ (సూర్య)వేసవి సెలవులు ప్రారంభమైన నేపథ్యంలో మాహబూబాబాద్ జిల్లా ఎస్పీ ప్రజలకు కొన్ని కీలక సూచనలు చేశారు.విద్యార్థులు వేసవిలో చల్లదనం కోసం గ్రామాలలోని చెరువులు, కుంటల వద్దకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, ఎటువంటి రక్షణ సదుపాయాలు లేని చోట్ల ఈతకు వెళ్లనీయరాదని స్పష్టం చేశారు. స్నేహితుల ప్రోద్బలంతో అజాగ్రత్త చర్యలకు పాల్పడి ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని విద్యార్థులకు హెచ్చరికలు జారీ చేశారు.వేసవి సెలవుల్లో ప్రజలు తమ సొంత ఊర్లకు, వివిధ ప్రదేశాలకు విహారయాత్రలకు వెళ్తున్న సందర్భంలో ఇంటి భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు:ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, నగదును లాకర్‌లో భద్రపరచాలి లేదా తమ వెంట తీసుకెళ్లాలన్నారు.ఇంటి తలుపులకు సెంట్రల్ లాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని,ఇంటి లోపల, బయట లైట్లు వెలిగించి ఉంచాలని,ఇంటి బయట తాళం వేసే ప్రసక్తి లేకుండా లోపల నుండి గొల్లెం వేసుకోనెల ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఇంటి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని మొబైల్ ద్వారా పర్యవేక్షించవచ్చులని సూచించారు.అపార్ట్మెంట్లలో సీసీ కెమెరాలు, వాచ్మన్ లను ఏర్పాటు చేయాలన్నారు.గడచిన రోజుల్లో పేపర్, పాల డెలివరీలను నిలిపివేయడం మంచిదనీ,ఇంటి పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే డయల్ 100 కి లేదా దగ్గరి పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలనీ తెలిపారు.ఇంటి పరిధి పోలీస్ స్టేషన్,ఏరియా కానిస్టేబుల్ సెల్ నంబర్లు దగ్గర ఉంచుకోవాలన్నారు.మైనర్ పిల్లలకు వాహనాలను ఇవ్వడం చట్టపరంగా నిషిద్ధమని, అలాంటి సందర్భాల్లో తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. గ్రామాలలో కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే, మత్తు పదార్థాల వినియోగం, బెట్టింగ్ లాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పోలీసులు యుద్ధ ప్రాతిపదికన రాత్రిపూట పెట్రోలింగ్ ముమ్మరం చేస్తున్నారని, ప్రజలు కూడా తమ భద్రత కోసం పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు.

# ప్రధాని మన్ కీ బాత్ వీక్షించిన బీజేపీ మండల నాయకులు..



కేసముద్రం ఏప్రిల్ 27:ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం నిర్వహించిన మన్ కీ బాత్ 121వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని ఆదివారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ అధ్యక్షతన నరసింహా రెడ్డి ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన టీవీలో మన్ కీ బాత్ కార్యక్రమ కన్వీనర్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొదిల నరసింహ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వర చారి,గాంతి వెంకట్ రెడ్డి, మల్యాల రాములు, కొనకటి రవీందర్, బొల్లోజు వీరన్న, చెలగొల వెంకటేష్, జాటోత్ రమేష్, జూలకంటి తిరుపతి రెడ్డి తదితర నాయకులతో కలిసి వీక్షించారు.కార్యక్రమ అనంతరం మండల అధ్యక్షులు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ.. పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాద దాడిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన మన్ కి బాత్ కార్యక్రమంలో తీవ్రంగా ఖండించారని తెలిపారు. దాడిలో మృతి చెందిన వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న కోపాన్ని ప్రస్తావిస్తూ,దాడికి పాల్పడిన వారికి కఠిన శిక్ష పడుతుందని హామీ ఇచ్చారని తెలిపారు.గొప్ప అంతరిక్ష శాస్త్రవేత్త డాక్టర్ కె. కస్తూరిరంగన్‌ను, భారతీయ యువత ప్రతిభను, ఆధునిక విద్య, అంతరిక్ష శాస్త్రం, విద్యకు ఆయన చేసిన కృషిని, భారతీయ అంతరిక్ష శాస్త్రం తీసుకువచ్చిన కొత్త పరిశోధనలను ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ దేశంలో జరుగుతున్న అనేక గుణాత్మక మార్పులను వివరించారని,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని కోరినట్లు తెలిపారు. భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కోవడానికి, పిల్లల భవిష్యత్తును సురక్షితంగా ఉంచడానికి చెట్లను నాటాలని 'ఏక్ పెడ్ – మా కే నామ్' ఒక నినాదం ఇచ్చారని ఉప్పునూతల రమేష్ తెలిపారు.

# ఊరు..రా.. గులాబీ జెండా రెపరెపలు



పరకాల రూరల్ ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ సూర్య: శనివారం టిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం మేరకు పరకాల మండలం రూరల్ పరిధి 10 గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు చింతి రెడ్డి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో గులాబీ జెండా రెపరెపలాడింది . బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ ల ఆధ్వర్యంలో గులాబీ జెండా ఎగరవేసి జై తెలంగాణ జై జై తెలంగాణ అనే నినాదలతో రజతోత్సవ సభకు బయలుదేరడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టడానికే రజతోత్సవ సభ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు గులాబీ జెండా తెలంగాణ ప్రజలకు అండ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి .జిల్లా సీనియర్ నాయకులు గురుజ పెల్లి ప్రకాష్ రావు. మండల మాజీ అధ్యక్షులు ఆముదాల పెల్లి అశోక్. గ్రామ కమిటీ అధ్యక్షులు మరియు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల ముస్లింల షాదీఖాన నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షునిగా మహ్మద్ అమీర్ పాష ఎన్నిక...





కేసముద్రం, ఏప్రిల్ 27:కేసముద్రం మండల ముస్లిం షాదీఖాన నిర్మాణ కమిటీ సమావేశం ఆదివారం కేసముద్రం విలేజ్ మసీదులో అధ్యక్షులు షేక్ మహ్మద్ అలీ అధ్యక్షతన జరిగింది. కేసముద్రం మండలంలోని ముస్లింలు ఉన్న గ్రామాల సదర్ లు,ముఖ్య నాయకులు ఈ సమావేశం లో పాల్గొని షాదీఖానా నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షునిగా కేసముద్రం విలేజ్ కు చెందిన మహమ్మద్ అమీర్ పాషను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కేసముద్రం మండల షాదిఖాన నిర్మాణ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ అలీ మాట్లాడుతూ మండల ముస్లిం ప్రజల సౌకర్యార్థం షాదిఖానా నిర్మాణానికి రూ. 80 లక్షలు నిధులు మంజూరు చేయించి నందుకు ముఖ్య మంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గౌరవ అధ్యక్షులు మహ్మద్ అమీర్ పాష మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల షాదిఖానా నిర్మాణ కమిటీ కోశాధికారి షేక్ అక్బర్, కార్యదర్శి మహ్మద్ అల్లావుద్దీన్, ముస్లిం కుల సంఘం అధ్యక్షులు షేక్ ఖాదర్, ప్రధాన కార్యదర్శి షేక్ నయీం, గౌరవ సలహాదారులు మహ్మద్ హఫీజ్, ఉప్పరపల్లి గ్రామ సదర్ మహమ్మద్ అమీరుద్దీన్, కేసముద్రం విలేజ్ గ్రామ సదర్ మహ్మద్ అమీర్ పాష, ఇంటికన్నె గ్రామ సదర్ డాక్టర్ మహ్మద్ తాజుద్దీన్, మహమూద్ పట్నం గ్రామ సదర్ డాక్టర్ షేక్ బాషుమియ, కల్వల గ్రామ సదర్ మహ్మద్ పాషా, అమీనాపురం షేక్ మైబు సుభాని, కోరుకొండపల్లి మహ్మద్ సైదులు, కేసముద్రం విలేజ్ మజీద్ కమిటీ సదర్ షేక్ నాగుల్ పాష, మహమ్మద్ యాకూబ్ పాషా, షేక్ యాకుబ్ పాష, మహ్మద్ నబిసాబ్, షేక్ సర్వర్, మహమ్మద్ గఫార్, మహమ్మద్ జావిద్, షేక్ ఇమాం అలీ, షేక్ ఇమ్రాన్ అలీ, మహ్మద్ రహీం, మహ్మద్ షబ్బీర్, మహ్మద్ అశిత్, షేక్ సర్వర్, షెక్ యూసుఫ్, మహ్మద్ రబ్బాని, షేక్ కరీం, మహ్మద్ యాసీన్, మహ్మద్ అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## నడికుడలో బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించిన చల్లా..



నడి కూడ ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ సూర్య: నడికూడ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుక సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరై. జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నెల అన్న ప్రసాద వితరణ చేయడం అభినందనీయం

### ప్రముఖ వైద్యులు డాక్టర్ ధర్మపురి అగస్త్య



హనుమకొండ, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ సూర్యపేద ప్రజల ఆకలి తీర్చాలనే సదుద్దేశ్యంతో ప్రతి నెల అన్న ప్రసాద వితరణ చేయడం అభినందనీయమని ప్రముఖ శస్త్ర చికిత్స వైద్యులు డాక్టర్ ధర్మపురి అగస్త్య అన్నారు. శ్రీ భద్రకాళి వీరభద్ర సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని కూడలిలో నిర్వహించగా డాక్టర్ అగస్త్య ప్రారంభించి మాట్లాడారు. ప్రతి నెల అమావాస్య రోజు అందించే అన్న ప్రసాద వితరణ పేద ప్రజల ఆకలి తీర్చడానికి ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందని అభిప్రాయ పడ్డారు. 20 మందితో ప్రారంభమైన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం సభ్యులను పెంచుకుంటూ ముందుకు సాగడం సంతోషదాయకమని,ఈ సేవా సమితిలో సభ్యునిగా అవకాశం కల్పించినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు. సేవా సమితి ముఖ్య నిర్వాహకులు పిన్నా శివకుమార్ మాట్లాడుతూ సభ్యుల సంఖ్య పెరిగిన దృష్ట్యా అన్న ప్రసాద వితరణ ఎక్కువమందికి అందించే అవకాశం కలిగిందని,సహకరిస్తున్న సభ్యులకు ధన్యవాదాలన్నారు. కార్యక్రమంలో సేవా సమితి నిర్వాహక సభ్యులు, కరీంనగర్ జిల్లా పౌర సంబంధాల అధికారి జి లక్మణ్ కుమార్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో వరంగల్ జిల్లా అధికారి ఎస్ శ్రీధర్,ప్రభుత్వ ఉపాధ్యాయులు కె నర్సింహారెడ్డి,ఉల్లెంగుల మహేష్,డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,చొల్లేటి శ్రీధర్, దిలీప్,ధనుంజయ్,ప్రభాకర్ పాములపర్తి కేశవ్ కుమార్, చంద్రమోహన్,అల్లం రాజేశ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# 25వ రజతోత్సవ సభకు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు







తరిగొప్పుల ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ సూర్యతెలంగాణ రాష్ట్ర సమితి అవతరించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో జరిగే రజితోత్సవ సభకు ఆదివారం రోజున తరిగొప్పుల మండలం నుంచి భారీ స్థాయిలో తెలంగాణ కార్యకర్తలు నాయకులు మహిళా కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు ముందుగా మండలంలోని అన్ని గ్రామాలలో డప్పు చప్పుళ్ళ మేల తాళాలతో టిఆర్ఎస్ జండాను ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు దానిలో భాగంగా మండల కేంద్రంలోనీ జగ్గయ్యపేటలో సొంటెక్క మొగిలి యాదవ్ టిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు అనంతరం సభకు బయలుదేరేముందు ఇటీవల జమ్మూ కాశ్మీర్లోనీ పహాల్గా%శీ% ఉగ్రవాద దాడుల్లో 26 మంది మరణించగా వారి ఆత్మ శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు ఈకార్యక్రమంలో సొంటేక్క చంద్రయ్య యాదవ్ వెంకటేశ్వర్లు బిరెడ్డి జార్జిరెడ్డి లింగం రాజారాం పోశయ్య సుదర్శన్ శ్రీనివాస్ రెడ్డి సంజీవులు యాదయ్య యాదవ్ మహిపాల్ ఉప్పలయ్య సారయ్య కిష్టయ్య సారయ్య సత్తయ్య సురేందర్ రాజు శీను కిరణ్ యాదయ్య కొమురయ్య యాదవ్ సంపత్ యాదవ్ సోషల్ మీడియా కన్వీనర్ కుమార్ యాదవ్ సారయ్య కరుణాకర్ అంజయ్య రవి కనకయ్య రవి రాజయ్య తిరుపతి గట్టయ్య సోమ్లు నాయక్ మల్లయ్య మహిళా టిఆర్ఎస్ నాయకులు తదితరులు భారీగా తరలి వెళ్లారు

# బి ఆర్ ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలి వెళ్ళిన గులాబీ శ్రేణులు










కొత్త గూడ, ఏప్రిల్ 27 (మేజర్ న్యూస్ (సూర్య ) హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి లొచేపడుతున్న25సంవత్సరాల బి ఆర్ ఎస్ పార్టీరజతోత్సవ సభ కు ఆదివారం మండల కేంద్రముతోపాటుమండలంలోని అన్ని గ్రామాలలోని గులాబీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. గ్రామాలలోని బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పార్టీ జెండాను ఎగురవేసి అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాలలో గులాబీ శ్రేణులు పార్టీజెండాఊపిబయలుదేరారు చాలా రోజుల తర్వాత బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకుడు కేసీఆర్ ఈ సభలో పాల్గొనడంతో కార్యకర్తలు అంతా నూతన ఉత్సాహంతో బయలుదేరారు ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలోని రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు ప్రజలు మరల కేసీఆర్ పాలనే రావాలని కోరుకుంటున్నారన్నారు రాబోవు రోజులలో మరల బి ఆర్ ఎస్ పార్టీ నే గెలుస్తుంది అని కేసీఆర్ పాలనే వస్తుంది అని వారు ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల నాయకులు గ్రామాల అధ్యక్షులు మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు తరలి వెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు..





కేసముద్రం, ఏప్రిల్ 27: బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లాలోని ఎలకతుర్తిలో ఆదివారం నిర్వహించిన భారీ బహిరంగ సభకు కేసముద్రం మున్సిపల్ కేంద్రం తోపాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్లో బీఆర్ఎస్ కేసముద్రం పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్ పార్టీ మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో, బహిరంగ సభకు తరలి వెళ్ళిన వారిలో మాజీ ఎంపీపీ ఓలం చంద్రమోహన్,పార్టీ మండల అధ్యక్షులు మహ్మద్ నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు రావుల శ్రీనాథ్ రెడ్డి,వూకంటి యాకూబ్ రెడ్డి, జాటోత్ హరీష్ నాయక్, నీలం దుర్గేష్, ముత్యాల శివకుమార్, నర్సింగం వెంకటేశ్వర్లు, నల్ల కిరణ్ కుమార్, తౌనుపునూరి సాయి కృష్ణ, గుగులోత్ బద్రునాయక్, ధరావత్ బీమా నాయక్, బానోత్ దేవేందర్, భరత్ తో పాటు పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ లో రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించిన తరుణ్ ను సన్మానించిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి..



కేసముద్రం, ఏప్రిల్ 27:కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ విద్యార్థి కారుపోతుల తరుణ్ ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం 991/1000 రాష్ట్రస్థాయిమార్కులు సాధించగా ఆదివారం తరుణ్ ను కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ప్రణాళిక బద్ధంగా చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించి, తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పరిమి నవీన్, చంద్రశేఖర్ ,వేద ప్రకాష్, శేఖర్ ,నరేందర్ గండి సాయి ,గంట బాలకృష్ణారెడ్డి, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## నిలువ నీడలేని నిరుపేదకు కేసముద్రం లయన్స్ క్లబ్ ఆర్థిక సహాయం..



కేసముద్రం, ఏప్రిల్ 27:కేసముద్రం మండల కేంద్రంలోని నిరుపేద అయిన దేవరకొండ లక్ష్మీనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయము తెలుసుకొని కేసముద్రం లయన్స్ క్లబ్ వారు 15 వేల రూపాయల ఆర్థిక సహాయం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ లక్కాకుల సత్య నారాయణ ,సభ్యులు ఎర్నం శ్రీరాములు, బొగోజు నాగేశ్వర చారి ,కొత్త జగన్మోహన్ రెడ్డి ,చింత కర్ణాకర్ ,మడిపెద్ది వెంకటేష్ రాపాక కుమారస్వామి, బొప్పిడి రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" పాదయాత్రలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి.. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



కేసముద్రం, ఏప్రిల్ 27: కేసముద్రం మండలం పరిధిలోని కాట్రపల్లి గ్రామంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్,డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జల్లే యాకాబ్రాం ఆధ్వర్యంలో ఆదివారం కాట్రపల్లి గ్రామంలో నిర్వహించిన "జై బాపు,జై భీమ్, జై సంవిధాన్" పాదయాత్రలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు మాట్లాడుతూ..దేశ ప్రజలకు సమానహక్కులు సమన్యాయం కల్పించాల్సి న కేంద్రపాలకులు, రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాల రాస్తున్నారన్నారు. ఇలాంటి తరుణంలోనే రాజ్యాంగాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయుడు పైన ఉందన్నారు.రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందాం అన్నారు. కుల,మత,ప్రాంత,లింగ,ధనిక,పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు కల్పించిన ఈ గొప్ప రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అన్నారు.బీజేపీ పార్టీ మహాత్మ గాంధీ వారసత్వాన్ని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరచడం చాలా బాధాకరం అన్నారు.బీజేపీ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాసౌమ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడు తుందని వారు పేర్కొన్నారు.సంవిధాన్ కో బచావో.. బీజేపీ కో హటావో అంటూ నినాదాలిచ్చారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్,పీఏసిస్ మాజీ చైర్మన్ బండారు వెంకన్న, ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి, మాజీ జడ్పీటీసీ కదిరే సురేందర్,పాల్వాయి వెంకట్ రెడ్డి,వేముల శ్రీనివాస్ రెడ్డి,పోలేపాక నాగరాజు,దామరకొండ ప్రవీణ్,మార్కెట్ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి, కాట్రపల్లి గ్రామ మాజీ సర్పంచ్,మాజీ ఎంపిటిసి గుగులోత్ సునీత,మాజీ సర్పంచ్ జల్లే సుమలత, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న,కనుకుల రాంబాబు,తరాల సుధాకర్,బోడ విక్కి, శగంటి యాదగిరి,గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు,మహిళలు పాల్గొన్నారు.

# కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి



**సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు**

కేసముద్రం, ఏప్రిల్ 27: కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాపురం లో ఫ్రెండ్స్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అనుబంధం సంఘం సమావేశం నిర్వహించడమైనది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం పోరాడి సాధించుకున్న 44 లేబర్ కోడులను మార్చి కార్మికులకు ఉరితాల్లుగా మారే నాలుగు లేబర్ కోడులను తెచ్చి కార్మిక సంఘాలను విచ్ఛినం చేయడానికి పూనుకుందని అన్నారు. బిజెపి మోడీ ప్రభుత్వం పెట్టుబడి దారులకు అనుకూలంగా 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచి కార్మికులను శ్రమదోపిడికి గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేసి కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడులను రద్దు చేసే వరకు పోరాటాలు నిర్వహించాల ని పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే లో కార్మికులందరూ పాల్గొని మేడే ను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షులు గా గుడెల్లి రాజు, ప్రధాన కార్యదర్శిగా జల్లంపల్లి సుధాకర్, కార్యదర్శిగా జల్లంపల్లి శ్రీను (చోటు) ఉపాధ్యక్షులుగా గుండె యాకన్న, కోశాధికారిగా పట్ల సురేష్, సహాయ కార్యదర్శులుగా గుండె రామచంద్రు, మిట్ట కడుపుల జీవన్,జెల్లంపల్లి సాయిబాబా, ముఖ్య సలహాదారులుగా జెల్లంపల్లి శ్రీను, కమిటీ సభ్యులుగా జెల్లంపల్లి బిక్షపతి, జెల్లంపల్లి మనోజ్ , కొంగరి అర్జున్, జెల్లంపల్లి నాగరాజు, జెల్లంపల్లి లక్ష్మణ్ , జల్లంపల్లి నాగరాజు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# కర్రెగుట్ట ప్రాంతంలో కొనసాగుతున్న నరమేధాన్ని ఆపండి.

**ఆదివాసి జాతిని హననం చేస్తున్న ఆపరేషన్ కగార్ ను ఆపాలి.**

**సిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసి కొత్తగూడ మండలకమిటీ అధికార ప్రతినిధి బుర్క బుచ్చిరాములు.**



కొత్తగూడ, ఏప్రిల్ 27(మేజర్ న్యూస్ (సూర్య) చత్తీస్ ఘడ్-తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో గల కర్రెగుట్ట గత నాలుగైదు రోజులుగా యుద్ధ క్షేత్రాన్ని తలపిస్తుందని సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసి కొత్తగూడ మండలకమిటీ అధికార ప్రతినిధి భూర్క బుచ్చిరాములు అన్నారు. కొత్తగూడ మండలకేంద్రంలో నిరసనను నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ సరిహద్దు ప్రాంతంలో నివాసముంటున్న ఆదివాసి, గిరిజనులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయానక వాతావరణంలో మగ్గిపోతున్నారు. ఇప్పటికీ హెలికాప్టర్స్, డ్రోన్ ల ద్వారా దాదాపు 20 వేల మంది సాయుధ పోలీస్ బలగాలు అక్కడ తిష్ట వేయగా, ప్రతిరోజు ఎన్ కౌంటర్లు జరుగుతున్నాయి.గత రాత్రి నుండి పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో 40 మందికి పైగా మావోయిస్టులు, ఆదివాసీలు హతమైనట్లు ప్రసార,ప్రచార మాధ్యమాల్లో వార్తలు వస్తున్నాయి. ఈ అడవులన్నీ బాంబుల మోతలతో తల్లడిల్లుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని వెంకటాపూర్, వాజేడు, ములుగు ప్రాంతాల్లో వేలాదిగా పోలీసు బలగాలు మోహరించి ఉన్నాయి. కర్రెగుట్టపై ప్రాంతంలో ఇప్పటికే ఏర్పాటు చేసుకున్న రెండు బేస్ క్యాంపుల నుండి ఇటు తెలంగాణ, అటు చత్తీస్ ఘడ్ రాష్ట్రాల్లోని అడవి ప్రాంతాల్లో ముఖ్యంగా ఆదివాసులను వందలాదిగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అమాయకులైన వీరిని కాల్చి చంపి మావోయిస్టులుగా చిత్రించే ప్రమాదం ఉన్నది.కర్రేగుట్ట ప్రాంతం నుండి అన్ని రకాల సాయుధ పోలీస్ బలగాలని వెంటనే ఉపసంహరించాలని, అరెస్టు చేసిన ఆదివాసి గిరిజనులని వదిలిపెట్టాలని, ఆపరేషన్ కగార్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కొత్తగూడ మండలకమిటీ డిమాండ్ చేస్తున్నదని అన్నారు. మావోయిస్టులు ఇటీవలి కాలంలో శాంతి చర్చలకు తాము సిద్ధమని పదే పదే ప్రకటిస్తున్నా కేంద్ర ప్రభుత్వం అందుకు అంగీకరించకుండా మొండిగా వ్యవహరిస్తున్నది. పైగా నేడు కర్రేగుట్ట అడవుల్లో ఏనాడు లేని విధంగా నరమేధాన్ని కొనసాగిస్తున్నది. దేశ వ్యాపితంగా మావోయిస్టులతో కేంద్రం శాంతి చర్చలు జరపాలని మేధావుల, ప్రజాస్వామిక, ఆలోచనా పరుల నుండి పెద్ద ఎత్తున డిమాండ్ ముందుకొస్తున్న వాస్తవాన్ని ఇప్పటికయినా గుర్తేరిగి చర్చలకు కేంద్రం ముందుకు రావాలని పార్టీ డిమాండ్ చేస్తున్నదని అన్నారు. వెంటనే కర్రెగుట్ట బేస్ క్యాంపులను ఎత్తివేయాలని తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో బూర్క బుచ్చిరాములు,యుగేందర్, సోమయ్య, సురేందర్, నర్సక్క,ప్రభాకర్, పూర్ణ చందర్,జామ్లు, రాజా, శంకర్, రాంసింగ్,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్ కు రివార్డు -డీజీపీ చేతులు మీదుగా రివార్డు అందుకున్న పెండ్యాల దేవేందర్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27,మేజర్ న్యూస్ (సూర్య):వరంగల్ టాస్క్ ఫోర్స్ విభాగంలో విధులు నిర్వహించిన సీఐ పెండ్యాల దేవేందర్ కు మాదకద్రవ్యాలు నిర్మూలన లో భాగంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా రివార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా సిఐ పెండ్యాల దేవేందర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు నిర్మూలనలో భాగంగా నాకు అవార్డు రావడం అవార్డుని తెలంగాణ రాష్ట్ర డిజిపి చేతుల మీద నుంచి అందుకోవటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.అలాగే యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి వారి భవిష్యత్తుకు బాటలు వేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఈ సందర్భంగా సిఐ పెండ్యాల దేవేందర్ యువతకు సందేశం ఇచ్చారు.సిఐ పెండ్యాల దేవేందర్ మాదకద్రవ్యాల నిర్మూలన రివార్డు అందుకున్నందుకు పలువురు ఉన్నత అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## లైసెన్సు లేని డ్రైవింగ్ చేయొద్దంటూ మైనర్ యువత కు ఎస్ ఐ తిరుపతి కౌన్సిలింగ్.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య.ఏప్రిల్ 27.లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎస్ ఐ తిరుపతి తెలిపారు. ప్రమాదాలు నియంత్రణే ధ్యేయంగా మండలంలో మైనర్ డ్రైవింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్న డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారిని అదుపులోకి తీసుకుని భారీ జరిమానాలు విధిస్తున్నారు.వాహనదారులకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పిల్లలు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు తెలిపారు.మోటార్ డ్రైవింగ్ యాక్ట్ చట్టం ప్రకారం 18 లోపు వయసుండి లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురైతే వారికి ఎలాంటి ఇన్సూరెన్సు వర్తించదు. అంతే కాదు ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు కారకులు కాకుండా వారి భవిష్యత్తు కాపాడాలని కోరారు. మీ పిల్లలకు వాహనాలు ఇవ్వటంతో ప్రమాదాలకు గురైతే కాళ్లు చేతులు విరగడంతో పాటు ప్రాణాలు కూడా పోయే అవకాశం ఉంటుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకున్న పిల్లల తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వకపోవడం మంచిదని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చెప్పుల వ్యాపారి లక్ష్మీనారాయణ దశదిన కర్మకు హాజరైన సమ్మి గౌడ్ చిలువేరు..

### 100 కిలోల బియ్యం అందజేత నిరుపేదలకు అండగా నిలుస్తున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్

కేసముద్రం, ఏప్రిల్ 27:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం గ్రామానికి చెందిన దేవరకొండ లక్ష్మీ నారాయణ(గౌతమి ఫుట్ వేర్) ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న గోపా డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సమ్మి గుడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆదివారం లక్ష్మీనారాయణ దశదిన కర్మకు హాజరై లక్ష్మీనారాయణ కుమారుడు సాగర్ తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, లక్ష్మీనారాయణ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబానికి 1క్వింటా బియ్యాన్ని అందజేసి, సమ్మి గౌడ్ ఫౌండేషన్ నుండి మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ



ఉంటాయని మనోధైర్యాన్ని కల్పించారు.నిరుపేదలకు అండగా నిలబడి సహాయాన్ని అందజేయ డమే కాకుండా వారి సమస్యలను తీర్చడానికి తన వంతుగా అందిస్తున్న సహాయాన్ని అక్కడి ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ సమ్మయ్య, చంద్రగిరి సత్యనారాయణ, బెదరకోట శ్యామ్, వంశీకృష్ణ,సుమన్, మడిపెద్ది వెంకటేష్, సుశీల్ వర్మ ,సమత,గౌతమి,సౌజన్య,వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన.

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య.ఏప్రిల్ 27.బయ్యారం మండల కేంద్రంలో ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం తుడుం వీరభద్రం అధ్యక్షతన జరగగా పార్టీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్స్ మోకాళ్ళ మురళీకృష్ణ, డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ బడా కార్పొరేట్ శక్తులకు ఖనిజ వనరులను అప్పగించడానికి అడవులలో జీవిస్తున్న ఆదివాసి, గిరిజనులను ఖాళీ చేయడమే లక్ష్యంగా కేంద్ర బలగాలు సుమారుగా 20వేల మంది తో ఆదివాసి గిరిజనులను అతికిరాతకంగా చంపివేయడం న్యాయ సూత్రాలకు భిన్నంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. దేశ సరిహద్దులలో ఉగ్రవాదులపై, విదేశీయులపై ఉపయోగించాల్సిన ఆయుధాలను డ్రోన్ లు ద్వారా, యుద్ధ విమానాల ద్వారా బాంబులు వేసి సామాన్య ప్రజలను కిరాతకంగా దారుణంగా హత్య చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే 80 శాతం మంది పేద ప్రజల యొక్క మౌలిక సమస్యలను పరిష్కారం చేయకుండా ప్రశ్నించే వారిపై తీవ్రనిబంధాన్ని అత్యంత నిర్బంధాన్ని ఉపయోగిస్తూ చంపి వేస్తున్నారు. ఒకపక్క శాంతి చర్చలు జరపాలని మేధావులు ప్రకటిస్తున్నప్పటికీ ఖాతారు చేయకుండా



అడవులను కాలు చేసి దోపిడీ దారులకు ఖనిజ వనరులను అప్పగించడమే లక్ష్యంగా నరేంద్ర మోడీ ,అమిత్ షా ఆశిస్తూ పాలన కొనసాగిస్తున్నారని, భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదని ,వారు హెచ్చరించారు తక్షణమే ఆపరేషన్ ఎత్తివేసి, శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కామ్రేడ్స్ ఊకే పద్మ ,రామగిరి బిక్షం ,తుడుం వీరభద్రం, నేతకాని రాకేష్ ,తోకల వెంకన్న, రామచంద్రుల మురళి, మేకపోతుల నాగేశ్వరరావు, ఏపూరి వీరభద్రం, భగవాన్, రాము, నాగేశ్వరరావు ,ఐలయ్య, సంగన్న, మహేష్, శేషు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ బిఆర్ఎస్ సభకు భారీగా తరలిన నాయకులు

### - జెండా ఊపి ప్రారంభించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యా నాయక్ ఎల్కతుర్తి సభకు భారీ గా తరలి వెళ్లిన బి ఆర్ఎస్ శ్రేణులు - గులాబీమయ మైన రోడ్లు వాహనాలు

దంతాలపల్లి ఏప్రిల్257 (సూర్య న్యూస్) మండలం లోని అన్ని గ్రామాల నుండి గులాబీ జెండా పట్టి టిఆర్ఎస్ వరంగల్ ఎల్కతుర్తి సభకు భారీగా తరలిన ప్రజలు కార్యకర్తలు నాయకులు దంతాలపల్లి మండల కేంద్రంలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ డిఎస్ రెడ్యా నాయక్ టిఆర్ఎస్ జెండా ఎగరవేసి అనంతరం సభకు వెళ్లే వాహనాలను జండా ఊపి ప్రారంభించారు జై తెలంగాణ జై కేసీఆర్ అంటూ నినాదారులతో కెసిఆర్ పై వారి అభిమానాన్ని చాటుకున్నారు,పెద్ద ముప్పారం దాట్ల వేములపల్లి రామాంజపురం,కుమ్మరి కుంట్ల రేపు ని బీర్ శెట్టి గూడెం దొనకొండ వాల్య తండా ప్రజలు ఉత్సాహంతో టిఆర్ఎస్ కెసిఆర్ నినాదాలతో హోరెత్తే విధంగా వాహనాల్లో తరలి వెళ్లారు సూర్యాపేట ఖమ్మం జిల్లాల నుండి వచ్చే వాహనాలు కూడా దంతాలపల్లి మీదుగా భారీగా తరలి వెళ్లాయి రోడ్లన్నీ గులాబీ



జెండాలతో గులాబీ మాయ మయ్యాయి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ధర్మారం వేణు, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి మాజీ ఎంపీపీ ఒల్లాద్రి ఉమా మల్లారెడ్డి వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ముఖ్య నాయకులు యువజన విద్యార్థి విభాగం సోషల్ మీడియా భారీగా తరలి వెళ్లారు

# పశువుల దొంగలఅరెస్ట్..అయిదుగురి రిమాండ్.

### మహబూబాబాద్ రూరల్ సి ఐ పి సర్వయ్య.

కురవి ఏప్రిల్ 27,మేజర్ న్యూస్ (సూర్య ):పశువుల దొంగలఅరెస్ట్ చేసి అయిదుగురిని రిమాండ్ చేసినట్లు మహబూబాబాద్ రూరల్ సి ఐ పి సర్వయ్య తెలిపారు. ఆదివారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం . .కురవి, ఇతర మండలాల్లో గత కొద్ది రోజుల నుండి కొంత మంది వ్యక్తులు కురవి, మహబూబాబాద్ మండల గ్రామాల్లో పశువులను దొంగిలించుకుని వాటిని అమ్ముకొని వాటితో వచ్చే డబ్బులను వారి జల్సాలకు వాడుకుంటున్న వ్యక్తులను పోలీస్ వారు అరెస్ట్ చేసినట్లు సి ఐ తెలిపారు. కురవి పోలీసువారికి నమ్మదగిన సమాచారంతో నేరడ క్రాస్ రోడ్డు వద్ద మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సర్వయ్య కేసముద్రం ఎస్సై జి. కరుణాకర్, కురవి ఎ ఎస్ ఐ వెంకన్న, పిసి రమేష్, కాశీరం, రమేష్, బాబు ల తో కలిసి వాహన తనిఖీ చేస్తుండగా నెల్లికుదురు నుండి కురవి వైపుకు వస్తున్న అశోక్ లేల్యాండ్ వెహికల్ బి నం.టి ఎస్ -26-టి -9193 పోలీస్ లను చూసి వెనుకకు తిప్పుకొని వెల్లుతుండగా వాహనాన్ని తనిఖీ చేయగా ఒక ఆవు, ఒక గేదె లు ఉండగా పశువులను ఎక్కడ కొన్నారు, ఎందుకు నిలపకుండా పారిపోతున్నారు అని వారిని ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు చెపుతుండటం తో విచారించగ అందులో కురవి మండలానికి చెందిన నలుగురు వ్యక్తులు,మరొకరు నెల్లికుదురు మండలం చెందిన వ్యక్తి మొత్తం అయిదుగురు కలిసి గత సంవత్సర కాలం నుండి చుట్టూ ప్రక్కల ప్రాంతల్లోపశువులను దొంగతనం చేసి అమ్ముకుంటూ వచ్చిన డబ్బులను వారి జల్సాలకు వాడుకుంటున్నట్లు విచారణ లో చెప్పినారని తెలిపారు . వారిపై క్రిమినల్ కేసు ఫైల్ చేసి ఒక ఆవు, ఒక గేదె ను రికవరి చేసి పశువులు తరలిస్తున్న అశోక్ లేలాండ్ వాహనాన్ని జప్తు చేశామని తెలిపారు. అయిదుగురు ని రిమాండ్ చేసి జైల్ కు తరలించారని తెలిపారు. ఇలాంటి నేరాలను ఎవరైనా పాల్పడితే కఠిన శిక్షలకు గురవుతారని ఆయన తెలిపారు.

## గుంజేడు గ్రామం లో దైవజ్ఞాన ప్రచారం.

**ప్రతి ఇంట భగవద్గీత కచ్చితంగా ఉండాలి.**

**హిందూ జ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి ఉపాధ్యక్షురాలు తోలెం రజిత**



కొత్తగూడ, ఏప్రిల్ 27 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలం గుంజేడు గ్రామం లో భగవాన్ స్వామి శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో ఆదివారం రోజునహిందూ జ్ఞాన వేదిక ప్రభోధ సేవ సమితి ఉపాధ్యక్షురాలు తోలేం రజిత ఆధ్వర్యంలో దైవ జ్ఞానంప్రచారంనిర్వహించారు. అనంతరం,వారుమాట్లాడుతూప్రతి ఇంట్లో భగవద్గీత కచ్చితంగా ఉండాలనిఈ భగవద్గీత అనేది ప్రతి ఒక జీవరాశికి మనుగడ గురించి తెలియజేస్తే శాస్త్రంఅనిఅదే భగవద్గీత శాస్త్రం దాన్నే ఈ భూ ప్రపంచంలో ప్రతి ఒక్కరు కూడాచదవాలని అందులోనీతిని యమాలుపాటించాలని అందరు కూడ ధర్మ బద్దంగా బ్రతకాలని గీత చెప్తుందని.అని అన్నారు.మా గురువు అయినటువంటి శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రభోధానంద యోగీశ్వరులు దివ్య ఆశీస్సులు లతో గురువు ఆదేశాల తో ప్రతి ఆదివారం రోజున ఒక్కొక్క గ్రామానికి వెళ్లి ప్రచారంచేయడంజరుగుతుందని అన్నారుధర్మ ప్రచారంలో పాల్గొన్న సభ్యులు,రజిత, విజయ,లలిత ,సుమ ,హేమలత ,శ్రీ సాయి వీరస్వామి స్వరూప,రేఖ ,ఇందుశ్రీ,రామకృష్ణ ,నిరోషా వరుణ్, విగ్నేష్, పద్మ,కృష్ణ, సుజాత, సారమ్మ,ధన్వికా రవి, ఈశ్వర్, కాల యుక్తి, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతితో రైతులకు మేలు

**భూ భారతి అవగాహన సదస్సును విజయవంతం చేయండి**

**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు**



దేవరుప్పుల ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ (సూర్య):నేడు దేవరుప్పుల మండలలోని కామారెడ్డిగూడెం గ్రామ పరిధిలోగల ఎంఎన్ఆర్ గార్డెన్స్ లో ఉదయం 9:30 గంటలకు నిర్వహించే భూ భారతి చట్టం పై (భూమి హక్కుల నమోదు) నిర్వహించే అవగాహన సదస్సును విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి రైతులకు ఎంతో మేలు చేకూరుస్తుందని ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ఐఏఎస్, అడిషనల్ కలెక్టర్, ఆర్డివో ఇతర అధికారులు పాల్గొననున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన భూ భారతి అవగాహన సదస్సులో మండలానికి చెందిన రైతులు, సామాజిక సేవా కార్యకర్తలు, భూ సమస్యలతో సతమతం అవుతున్న వారు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై నూతన భూ చట్టంపై అనుమానాలను నివృత్తి చేసుకొని ఈ అవగాహన సదస్సును విజయవంతం చేయగలరని కోరారు.

# అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ



పాలకుర్తి ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రంలో అమావాస్య సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రం లో అమావాస్య అన్న ప్రసాద వితరణ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ అన్న ప్రసాదం దాతలుగా మారం శ్రీనివాస్, అల్లాడి వెంకటేశ్వర్లు, నంగునూరు మధు, రామగిరి నాగరాజు,మంతెన విద్యాసాగర్, పూస్కూరి రాము, ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. అన్నదానం కేవలం ఆహారాన్ని అందించడం కాదు, ఇది ఒక గొప్ప పుణ్యకార్యమని,అన్నదానం ద్వారా, మనం ఇతరులకు సహాయం చేసినప్పుడు, మనకు ఒక గొప్ప సంతృప్తి లభిస్తుంది.అన్నదానం చేయడం ద్వారా, మన గత కర్మలను తొలగించవచ్చని,అదేవిదంగా అన్నదానం స్వీకరించిన వారి ఆశీర్వాదాలు మన జీవితంలో సానుకూలతను తీసుకువస్తాయి.అన్నదానం ద్వారా, ఇతరులకు ఆహారం అందించడం ద్వారా, వారికి జీవితాన్నిచ్చే అవకాశం లభిస్తుందని వారన్నారు ప్రతి అమావాస్య రోజు పాలకుర్తి మండల కేంద్రంలో ఈ అన్నదాన కార్యక్రమం జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్,ఆవిరినేని పోతన రావు,అల్లాడి వాసవి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# మస్జీద్ ఆబీదా యూసుఫ్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక.



ఆత్మకూరు. ఏప్రిల్ 27 మేజర్ న్యూస్( సూర్య) మండలంలోని హౌజుబుజుర్గు గ్రామంలోని మస్జిద్ ఆబీదా యూసుఫ్ కమిటీని ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లా ఖతుమే నబువత్ అధ్యక్షులు మౌలానా మొహమ్మద్ ఆయూబ్ ఖాస్మీ సమక్షంలో హౌజుబుజుర్గు గ్రామ ముస్లిం సోదరులందరు మస్జీద్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా షేక్ ఇమామ్(మాజీ సర్పంచ్) ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ వలి (రిపోర్టర్ )ఉపాధ్యక్షులుగా సయ్యద్ కరీం, కోశాధికారిగా షేక్ కమాల్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మౌలానా ఆయూబ్ మాట్లాడుతూ మస్జిద్ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేస్తునే, ముస్లిం సోదరులందర్ని కలుపుకొని జమాత్, ఇతర ముస్లిం కార్యక్రమాలను నూతన ఉత్సాహంతో నిర్వహించాలని సూచించారు. అందరితో కలిసి పని చేస్తామని మజీద్ అభివృద్ధికి, ముస్లింల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు మౌలానా ఎండి ఏజాజ్, గులామ్ రసూల్ ఖాస్మి, ఎండి రియజోద్దీన్, మత గురువు ఎండీ రఫీక్ ,గ్రామ ముస్లిం సోదరులు షేక్ మౌలాన, షేక్ మదార్, షేక్ సలీం,ఎస్డి కరీం,ఎస్డీ సలీం పాషా,సైదోలి ఎండి వలి, నోమన్,మౌల తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ బిఆర్ఎస్ సభకు భారీగా తరలిన నాయకులు

**- జెండా ఊపి ప్రారంభించిన పసునూరి నవీన్, పూస్కూరి శ్రీనివాస్ రావు**

**ఎల్కతుర్తి సభకు భారీ గా తరలి వెళ్లిన బి ఆర్ఎస్ శ్రేణులు**

**- గులాబీమయ మైన పాలకుర్తి రోడ్లు వాహనాలు**



పాలకుర్తి ఏప్రిల్27 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలం లోని అన్ని గ్రామాల నుండి గులాబీ జెండా పట్టి బిఆర్ఎస్ శ్రేణులు వరంగల్ ఎల్కతుర్తి సభకు భారీగా తరలిన ప్రజలు కార్యకర్తలు నాయకులు పాలకుర్తి మండల కేంద్రంలో పాలకుర్తి మండలం పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జడ్పీటీసీ పూస్కూరి శ్రీనివాసరావు లు పాలకుర్తి చౌరస్తాలో బి ఆర్ఎస్ జెండా ఎగరవేసి అనంతరం సభకు వెళ్లే వాహనాలను జండా ఊపి ప్రారంభించారు జై తెలంగాణ జై కేసీఆర్ అంటూ నినాదారులతో కెసిఆర్ పై వారి అభిమానాన్ని చాటుకున్నారు, మండలంలోని అన్ని గ్రామాలలో బి ఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసి బిఆర్ఎస్ శ్రేణులు వరంగల్ సభకు తరలి వెళ్లారు. అదేవిధంగా పాలకుర్తి మండల కేంద్రం మీదగా నల్గొండ సూర్యాపేట జిల్లాల బిఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లాయి రోడ్లన్నీ గులాబీ జెండాలతో గులాబీ మాయ మయ్యాయి. పార్టీ ముఖ్య నాయకులు,యువజన నాయకులు,సోషల్ మీడియా భారీగా తరలి వెళ్లారు.

# దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని వేరేచోట ఏర్పాటు చేసుకోవాలి

**- ప్రజలకు ఇబ్బంది కలిగేలా ఉందని గ్రామ కార్యదర్శికి ఫిర్యాదు**

**- అఖిలపక్షం నాయకులు చీకటి మహేష్ గౌడ్**



దంతాలపల్లి ఏప్రిల్27, (సూర్య న్యూస్)మండల కేంద్రంలోని దేవునికి గుడికి వెళ్లే దారిలో మధ్యలో దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని అఖిలపక్ష నాయకుడు చీకటి మహేష్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు మధ్యలో ఏర్పాటు చేయాలని నిర్ణయం ఉప సంహరించుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకన్న కు వినతిపత్రం అందజేశామని తెలియజేశారు విగ్రహాన్ని వేరేచోట ఏర్పాటు చేసుకోవాలని సూచించారు గుడికి, గ్రామపంచాయతీకి వెళ్లడానికి ప్రజలకు ఇబ్బంది కలిగేలా ఉందని అన్నారు విషయంపై గ్రామ కార్యదర్శి మరియు మండల అధికారులు నిర్ణయం తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులంతా పాల్గొన్నారు

# ఎర్రమట్టి లారీల డ్రైవర్లకు కౌన్సిలింగ్.



కురవి ఏప్రిల్ 27,మేజర్ న్యూస్ (సూర్య ): ఎర్ర మట్టి రవాణా చేస్తున్న లారీలపై పట్టాలు లేకుండా రవాణా చేస్తుండటంతో లారీ వెనుక నుండి వచ్చే ప్రయాణీకులకు కండ్లలో మట్టి పడి ప్రమాదాలు జరుగుతున్నాయని.లారీ డ్రైవర్ లపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎర్ర మట్టి తరలించే లారీలపై పట్టాలు లేకుండా నడపకూడదని ఆదివారం కురవి ఎఎస్సై వెంకన్న కురవి జాతీయ రహదారిపై ఎర్రమట్టి లారీ డ్రైవర్ లకు కౌన్సెలింగ్ ఇచ్చారు.. దాంతో తమ తప్పు తెలుసుకున్న లారీ డ్రైవర్ లు వెంటనే ఎర్రమట్టి తరలించే లారీలపై పట్టాలు కప్పి ముందుకు కదిలారు. దాంతో కురవి ఎఎస్సై వెంకన్న ను పలువురు ప్రయాణికులు అభినందించారు...

# రజతోత్సవ సభ విజయవంతం కై మాజీ మంత్రి పూజలు.





కురవి ఏప్రిల్ 27,మేజర్ న్యూస్ (సూర్య ):వరంగల్ ఎల్కతుర్తి లో ప్రతిష్టాత్మకంగా బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న రజతోత్సవ సభ విజయవంతం కావాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కురవి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వాహించారు. అనంతరం కురవి మండల కేంద్రంలో రజతోత్సవ సభకు బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు గొడుగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కురవి మండల టిఆర్ఎస్ నాయకులు అయిలీ నరహరి గౌడ్ మాజీ జెడ్పిటిసి కొణతం విజయ్ కురివి ఆలయ మాజీ చైర్మన్ రాజు నాయక్ . బాదే నాగన్న. మాజీ ఎంపిటిసి భాస్కర్ మాజీ సర్పంచ్ లు నూతక్కి నరసింహారావు,గుగులోతు నెహ్రూ నాయక్ బోడ శ్రీను నాయక్ వినోద్ భద్రు నాయక్ జీవన్ ,నూతక్కి సాంబశివరావు. అల్లూరి కిషోర్ వర్మ.గుండెబోయిన సూరయ్య దడిగల రవి ,వినోద్. రాకేష్ వెంకట్ గౌడ్ సురేష్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ ఆపివేయాలి....

### ఆదివాసులకు రక్షణ కల్పించాలి...
### దళిత,గిరిజన,ప్రజా, మహిళా సంఘాల డిమాండ్..
### గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్

మహబూబాబాద్ ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ (సూర్య)దళిత గిరిజన ప్రజా మహిళ సంఘాలతో గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకులు కిషన్ నాయక్ సారథ్యంలో స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ ఆపాలని, ఆదివాసులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఎంఎస్, విహెచ్పిఎస్, ఎల్ హెచ్ పి ఎస్, ఆదివాసి హక్కుల పోరాట సమితి,మాల మహానాడు, ఎం ఈ ఎఫ్ జి, ఎస్ సి వి సంఘాల నాయకులు పాల్గొని ఆదివాసులకు రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సంపద కోసం, కార్పొరేట్ సంస్థల కోసం దండాకరణ్యంలో ఉన్న ఆదివాసులను ఆపరేషన్ కగార్ పేరుతో హననం చేస్తుందన్నారు. వేలమంది కేంద్ర బలగాలను దింపి అమాయక ఆదివాసులపై, గ్రామాలపై అమానుష దాడులను నిర్వహిస్తూ అటవి సంపదను కొల్లగొడుతున్నారన్నారు. కార్పొరేట్ లో కోసం మావోయిస్టు పేరుతో ఏరువేతలో భాగంగా పసిపాప నుండి పండు ముసలి వరకు ఉన్న ఆదివాసులపై మారణ హెూమం ఆపాలని, ఆదివాసులకు రాజ్యాంగం కల్పించిన చట్టాలు పిసా,1/70, ఐదు,ఆరు షెడ్యూల్ అటవీ హక్కుల చట్టం ఎన్నో చట్టాలున్నా వాటిని కాలరాసి అమాయక ఆదివాసులను బలి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మానవ హక్కులను



కాలరాడమేనన్నారు.గత నాలుగు రోజులుగా కర్రె గట్టు ప్రాంతంలో కేంద్రం మోహరించిన బలగాలను వెనుకకు తీసుకోవాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, అమాయక ఆదివాసి గిరిజనులపై జరుగుతున్న దౌర్జన్యకాండను, మారణ హెూమాన్ని ఆపాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివాసులను రక్షించి అటవీ సంపదను కాపాడండి అనే నినాదంతో నినాదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ల పిరయ్య, ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా, మాదిగ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక, టీపీఎఫ్ నాయకులు భూక్య సత్యనారాయణ, మాదిగ ఉద్యమాల సంఘం రాష్ట్ర కార్యదర్శి సోమరం ఐలయ్య,న్యాయవాది బానోత్ మోహన్ నాయక్,మేకల నాగమణి,వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు వెంకన్న, హరినాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పెహల్గాం మృతులకు కొవ్వొత్తులతో ఘన నివాళి

### పాలకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం మరియు మహాత్మ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో

పాలకుర్తి ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా నుండి గుడివాడ చౌరస్తా వరకు పాలకుర్తి మండల ఆర్యవైశ్య సంఘంచారగొండ్ల ప్రసాద్ మరియు మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు గంటా రవీందర్ ల ఆధ్వర్యంలో వ్యాపారస్తులు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొని ఏప్రిల్ 22న కాశ్మీర్ రాష్ట్రం పెహల్గామ్ ఉగ్రవాదుల దాడిలో మరణించిన 28 మంది భారతీయుల స్మృత్యర్థం కొవ్వొత్తి ర్యాలీ తీసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 22 సంవత్సరాలు దేశ సేవలో సైనికులకు డాక్టర్ గా సేవలందించిన కల్నల డాక్టర్ బిక్షపతి మాట్లాడుతూ భారతదేశ ఐక్యమత్యాన్ని చూస్తూ ఊరుకోలేక పాకిస్తాన్ ఉగ్రవాదులు భారతీయులపై జరిపే ఉగ్రదాడులను ఖండిస్తూ ప్రతి భారతీయుడు ఒక సైనికుడై దేశ రక్షణకు పాటుపడాలని భారతదేశాన్ని కంటికి రెప్పలా కాపాడుకోవాలని కోరారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ దేశాన్ని ప్రపంచ పటంలోనే లేకుండా చేయాలని ప్రపంచం గర్వపడేలా భారతీయులు ఉగ్రవాదాన్ని నశింప చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి వెన్నుదన్నుగా ఉండాలని ఈ కార్యక్రమంలో మహాత్మ హెల్పింగ్ అండ్ సభ్యులు పోతుగంటి నరసయ్య ,తండ మల్లయ్య, తాడూరు రమేష్, దుబ్బ తిరుమల, ఇమ్మడి అశోక్,నాగమళ్ళ సోమేశ్వర్,రాపాక విజయ్, బోనగిరి




కృష్ణమూర్తి ,గజ్జి సంతోష్ కుమార్, కమ్మగాని శ్రీకాంత్ మారం రవి, పబ్బ సంతోష్, నంగునూరి రవీందర్, తమ్మి రాంబాబు, మాధంశెట్టి భాస్కర్, రాపాక అనిల్,గుమ్మడి రాజుల సాంబయ్య,వివిధ పార్టీల కార్యకర్తలు వివిధ వర్తక వ్యాపార సంఘ నాయకులు ఉద్యోగులు ఉపాధ్యాయులు విద్యార్థులు యువకులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

# వాసవి వనిత ప్లాటినం క్లబ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ




స్టేషన్ ఘనపూర్,ఏప్రిల్27,మేజర్ న్యూస్(సూర్య): పహల్గామ్ లో భారత పర్యాటకుల పైన జరిగిన పాకిస్తానీ ఉగ్రవాదుల దాడికి నిరసనగా వాసవి వనిత ప్లాటినం క్లబ్ అధ్యక్షురాలు గన్ను కళావతి,ప్రధాన కార్యదర్శి పోకల మంజుల,కోశాధికారి గన్ను జయలలిత ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని అంబెడ్కర్ విగ్రహం వద్దనుంచి గాంధీ విగ్రహం కూడలి మీదుగా శివాజి చౌక్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి గన్ను నరసింహులు హాజరై ముందుగా ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారిఆత్మకు శాంతి చేకూరలని కోరుతూ నివాళు లర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ అమాయకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదుల రాక్షస చర్యలను ప్రపంచ దేశాలు వ్యతిరేకిస్తున్నాయని పేర్కొన్నారు.ఇటువంటి దుశ్చర్యలు పునరావృతం కాకుండా మానవాళి శాంతి జీవనం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బెజుగం భిక్షపతి, రీజియన్ చైర్మన్ పడకంటి రవీందర్, జనగామ జిల్లా వాసవి వనిత ప్లాటినం క్లబ్ అధ్యక్షురాలు పడకంటి వరూధిని , ప్రధాన కార్యదర్శురాలు గంగిశెట్టి అనూజ వనిత ప్లాటినం స్టేషన్ ఘనపూర్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# రజతోత్సవ మహాసభకు భారీగా తరలిన గులాబీ దండు







దేవరుప్పుల ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు చలో వరంగల్ బహిరంగ సభకు ఆదివారం బయలుదేరారు. ముందుగా వివిధ గ్రామాల్లో ప్రధాన కూడళ్ల వద్ద బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి రజతోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించడానికి మహాసభకు బయలుదేరారు. కేసీఆర్ నేతృత్వంలో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభ సమావేశానికి మండలంలోని కేసీఆర్ అభిమానులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేష్ బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ మండల పార్టీ ముఖ్య నాయకులు ఆయా గ్రామాల ఇంచార్జ్ ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వరంగల్‌కు తరలి వెళ్లారు.

# కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుంది



**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**





ఆత్మకూరు , ఏప్రిల్ 27, మేజర్ న్యూస్( సూర్య):ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో నియోజకవర్గ కోఆర్డినేటర్ కూచన రవళి , ఆత్మకూరు మండల కోఆర్డినేటర్ డా పెరూమాండ్ల రామకృష్ణ తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.జమ్ము కశ్మీర్ పహల్గామ్‌లో అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ 2 నిమిషాల మౌనాన్ని పాటించారు.ప్రతి ఒక్క పౌరుడు భారత రాజ్యాంగాన్ని కాపాడి సత్యం అహింస భావాలను పాటిస్తూ మహాత్మా గాంధీ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించి సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని అందరిచే ప్రతిజ్ఞ చేశారు.ప్రతి గ్రామానికి,ప్రతి వీధికి, ప్రతి ఇంటికి వెళ్లి రాజ్యాంగానికి జరుగుతున్న ప్రమాదాన్ని వివరిస్తున్నామన్నారు.బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు.అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన గాంధీ తో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లను బిజెపి%ఁ%ఆర్ఎస్ఎస్ అవమాన పరచడాన్నీ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో పార్లమెంటులో నిరసన తెలిపారని అన్నారు.దేశవ్యాప్తంగా ఏఐసిసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తీరును ప్రజల ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నం చేసిందన్నారు. రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా,మన ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ జోడోయాత్రను స్ఫూర్తిగా తీసుకొని గ్రామ గ్రామాన పాదయాత్ర ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు.

# పహల్గాం మృతులకు క్రొవ్వొత్తుల ర్యాలీతో నివాళులు అర్పించిన గ్రామ పంచాయతీ సిబ్బంది






ఆత్మకూరు ,ఏప్రిల్ 27 ,మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ స్టేట్ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగ రవీందర్ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ పిలుపుమేరకు పహల్గం నందు జరిగిన ఉగ్రవాదుల దాడిలో అమాయక ప్రజలను చంపినందుకు నిరసనగా ఈ రోజు ఆత్మకూర్ మండల కేంద్రం లో కొవ్వత్తుల ర్యాలీ చేయడం జరిగింది కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అడ్వైజర్ మల్లారెడ్డి రాష్ట్ర ఆర్గనైజర్ వడ్డేపల్లి రాంబాబు జిల్లా ఉపాధ్యక్షులు మడిపల్లి కుమారస్వామి ఆత్మకూరు మండల అధ్యక్షులు నరేష్ జనరల్ సెక్రెటరీ రామచందర్ సెక్రెటరీ శ్రీనివాస్ మండల ఉపాధ్యక్షులు రాజేశ్వర్ ప్రధాన కార్యదర్శి రాజు గ్రామపంచాయతీ ఉద్యోగులు సారంగం రాజు నరసింహస్వామి బాబు మంద కిషన్ అశోకు రాజు ప్రసన్న పూలమ్మప్రమీల ఆత్మకూరు నీరుకుళ్ళ పెద్దాపూర్ కామారం గూడెప్పాడు గ్రామాల సిబ్బంది పాల్గొన్నారు